www.prajanaava.in

Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 8 | వెల రూ.5.00

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
: 99484 33277 / 7288825681

Published from: Karimnagar, Circulated to : Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar

హైదరాబాద్ | సంపుటి : 02 సంచిక : 215 | శుక్రవారం | 17 జనవరి, 2025




# డాకింగ్ ప్రక్రియ విజయవంతం


- డాకింగ్ స్టంట్‌లో సక్సెస్‌తో నాలుగో స్థానంలో ఇండియా
- 2035లోగా స్పేస్ స్టేషన్ నిర్మించాలని ఇండియా ప్లాన్
- 2040 నాటికి చంద్రమండలానికి మనుషులపై పంపాలని యోచన

ఇస్రో ప్రయోగించిన రెండు ఉపగ్రహాలు గురువారం అంతరిక్షంలో అనుసంధానం అయ్యాయి. స్పేడెక్స్ డాకింగ్ ప్రక్రియ విజయవంతమైనట్లు ఇస్రో ప్రకటించింది. ఇది చరిత్రాత్మక సందర్భమని ఇస్రో తన ట్వీట్‌లో వెల్లడించింది. సుమారు 15 మీటర్ల దూరం నుంచి 3 మీటర్ల దూరం వరకు రెండు శాటిలైట్లను తీసుకువచ్చేందుకు ఇస్రో పలు ప్రయత్నాలు చేపట్టింది. రెండు సార్లు డాకింగ్ ప్రాసెస్‌ను వాయిదా కూడా వేసింది. కానీ గురువారం ఆ ప్రక్రియను విజయవంతంగా ముగించింది. డాకింగ్ స్టంట్‌లో సక్సెస్ కావడంతో.. ఆ ప్రక్రియను చేపట్టిన నాలుగవ దేశంగా ఇండియా నిలిచింది. భారత ప్రధాని మోదీ.. ఇస్రో టీమ్‌కు కంగ్రాట్స్ కూడా తెలిపారు.

4వ పేజీలో..







## సైఫ్ అలీ ఖాన్‌పై హత్యాయత్నం

- ఆరు కత్తిపోట్లు.. తీవ్ర గాయాలు
- లీలావతి దవాఖానలో చికిత్స
- దుండగుడి చిత్రాలు విడుదల

4వ పేజీలో..



# 8వ వేతన సంఘానికి కేంద్రం ఓకే

- ఉద్యోగులకు కేంద్రం శుభవార్త
- ఇస్రో మూడో లాంచ్ ప్యాడ్‌కు ఆమోదం
- సుమారు 3,985 కోట్ల ఖర్చుతో నిర్మాణం
- కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం
- కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి



న్యూఢిల్లీ: పరిశోధన రంగంలో దూసుకుపోతున్న ఇస్రోకు కేంద్రం అండగా నిలచింది. ఆర్థికంగా మరిన్ని పరిశోధనలు చేసేందుకు నిధులు కేటాయించింది. భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటలో మూడవ లాంచ్‌ప్యాడ్‌ను నిర్మించేందుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. కేబినేట్‌లో తీసుకున్న నిర్ణయాన్ని మంత్రి అశ్వినీ వైష్ణవ్


మిగతా 2 లో

## చిరస్మరణీయుడు జైపాల్‌రెడ్డి



ప్రత్యేక తెలంగాణ కల సాకారంలో కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి పాత్ర చిరస్మరణీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. జైపాల్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని గురువారం ఆయన చిత్రపటానికి రేవంత్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో సాధారణ పల్లె నుంచి ఢిల్లీ దాకా సాగిన ఆయన ప్రస్థానంలో నైతిక విలువలకు కట్టుబడ్డారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభలో, పార్లమెంట్ ఉభయ సభల్లో బలమైన గళం వినిపించారని సీఎం పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, బెల్లంపల్లి, పరిగి ఎంఎల్ఏలు గడ్డం వినోద్, రామ్మోహన్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, నాయకులు రోహిన్ రెడ్డి, విద్యాసాగర్ పాల్గొన్నారు.

- న్యూఢిల్లీ




## ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్

### సుప్రీంను ఆశ్రయించిన బీఆర్ఎస్

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత విషయంలో సుప్రీం కోర్టులో బీఆర్ఎస్ పార్టీ రెండు పిటిషన్లు దాఖలు చేసింది. 10 మంది ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసిన 9 నెలలు అవుతున్నా.. స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని బీఆర్ఎస్ పేర్కొంది.

02

## అవే ప్రశ్నలు.. తిప్పితిప్పి అడిగారు

- లైవ్ డిటెక్టర్ పరీక్షకు రేవంత్ రెడీనా?
- మరోమారు విచారణకు పిలిస్తే వస్తా!
- ఈడీ విచారణ అనంతరం మీడియాతో కేటీఆర్

03



## ప్రముఖులకు భద్రత లేకుండా పోయింది

- నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి
- పలువురు నేతల విమర్శలు

02

### ముంబై సురక్షితం కాదనడం సరికాదు

- సైఫ్ ఘటనలో విమర్శలపై సీఎం ఫడ్నవీస్

02



## మెచ్చుకోలు మానండి

- వాస్తవాలను దాచి పెట్టొద్దు
- పొరపాట్లు చేసి ఇబ్బందులు పడొద్దు
- తప్పులు చేయొద్దు.. జైళ్లకు వెళ్లొద్దు
- అధికారులకు మంత్రి సీతక్క

**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో:** మంత్రుల మెప్పుకోసం వాస్తవాలను దాచి పెట్టొద్దు, శాఖపరంగా వాస్తవాలనే నివేదించాలి, అధికారులు, అమాత్యులు వేర్వురు కాదు, మీరు పొరపాట్లు చేసి మమ్మల్ని ఇబ్బందుల పాలు చేయొద్దు..ఎవరూ తప్పులు చేయొద్దు, జైలు పాలు కావద్దు' అని మంత్రి సీతక్క అధికారులను సున్నితంగా హెచ్చరించారు. అధికారులంతా నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా పని చేయాలని సూచించారు.

మిగతా 2 లో




## హైదరాబాద్‌లో బీదర్ దొంగల కాల్పులు

02

## చత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్

- 12మంది మావోలు హతమైనట్లు ప్రకటన

03



# 8వ వేతన సంఘానికి కేంద్రం ఓకే



**న్యూఢిల్లీ:** పరిశోధన రంగంలో దూసుకుపోతున్న ఇస్రోకు కేంద్రం అండగా నిలచింది. ఆర్థికంగా మరిన్ని పరిశోధనలు చేసేందుకు నిధులు కేటాయించింది. భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటలో మూడవ లాంచ్‌ప్యాడ్‌ను నిర్మించేందుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. కేబినేట్‌లో తీసుకున్న నిర్ణయాన్ని మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. మూడవ లాంచ్‌ప్యాడ్ ద్వారా నెక్ట్స్ జనరేషన్ లాంచ్ వెహికిల్స్(ఎన్జీఎల్వీ)ను ప్రయోగించనున్నారు. ఎన్జీఎల్వీ రాకెట్లు భారీ శాటిలైట్లను కక్ష్యలోకి మోసుకెళ్లగలవని ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఢిల్లీలో ఆయన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. నాలుగేళ్లలో లాంచ్‌ప్యాడ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. సుమారు 3985 కోట్ల ఖర్చుతో ఆ కేంద్రాన్ని నిర్మించనున్నట్లు వెల్లడించారు. రోదసి ప్రయోగాలకు చెందిన మౌలిక సదుపాయాల కల్పనలో ఇదొక ముఖ్యమైన మైలురాయిగా మారనున్నట్లు ఆయన చెప్పారు. మొదటి, రెండవ లాంచ్‌ప్యాడ్లతో పోలిస్తే .. మూడవ లాంచ్‌ప్యాడ అధిక సామర్థ్యంతో ఉండనున్నట్లు చెప్పారు. ఇకపోతే ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కేంద్రం శుభవార్త చెప్పింది. 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని గురువారం కేంద్ర కేబినెట్ సమావేశమైంది. ఈ సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకున్నది. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం జనవరి 2016లో అమలులోకి తీసుకువచ్చిన 7వ వేతన సంఘం సిఫార్సులు ఈ ఏడాది డిసెంబర్ 31తో మ-ుగియనున్నాయి. ఎనిమిదో వేతన సంఘం వచ్చే ఏడాది జనవరి ఒకటి నుంచి అమలులోకి రానున్నాయి. వేతన సంఘం సిఫారసుల మేరకు ఉద్యోగులకు వేతనాలు పెరగనున్నాయి. వేతనం సంఘం ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన నేపథ్యంలో త్వరలోనే కమిషన్ చైర్మన్‌తో పాటు ఇద్దరు సభ్యులను నియమించనున్నది. ఉద్యోగులు, పెన్షనర్లు, ట్రేడ్ యూనియన్లు కేంద్ర ప్రభుత్వం 8వ వేతన సంఘం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వచ్చే నెలలో కేంద్రం పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్ర కేబినెట్ సమావేశమైన పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.




## ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్

### సుప్రీంను ఆశ్రయించిన బీఆర్ఎస్

**న్యూఢిల్లీ:** బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత విషయంలో సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ పార్టీ రెండు పిటిషన్లు దాఖలు చేసింది. 10 మంది ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసిన 9 నెలలు అవుతున్నా.. స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని బీఆర్ఎస్ పేర్కొంది. కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా ఎస్ఎల్‌పీ దాఖలు చేసింది. మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాలే యాదయ్య, డాక్టర్ సంజయ్, అరికెపూడి గాంధీ, ప్రకాశ్ గౌడ్, మహిపాల్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిపై రిట్ పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు తీర్పు ఇచ్చి 6 నెలలైనా ఇప్పటికీ స్పీకర్ చర్యలకు ఉపక్రమించలేదని కోర్టుకు బీఆర్ఎస్ తెలిపింది. కనీసం నోటీసు కూడా ఇవ్వలేదని పిటిషన్‌లో బీఆర్ఎస్ పేర్కొంది. గతంలో కేశం మేఘా చంద్ర కేసులో ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోర్టును బీఆర్ఎస్ కోరింది. పార్టీల ఫిర్యాదులపై స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం చెప్పాలని కేశం మేఘా చంద్ర కేసులో తీర్పు వచ్చిందని గుర్తు చేసింది. మేఘా చంద్ర కేసు తీర్పుకు అనుగుణంగా స్పీకర్ నిర్ణయం తీసుకోవట్లేదని బీఆర్ఎస్ తెలిపింది. నాలుగు వారాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలివ్వాలని బీఆర్ఎస్ విజ్ఞప్తి చేసింది.కారు గుర్తుపై గెలిచి.. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ భారాస సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పది మంది ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసి 9 నెలలవుతున్నా స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొంది. కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా ఎస్ఎల్‌పీ దాఖలు చేసింది. మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా రిట్ పిటిషన్ దాఖలు చేసింది. నాలుగు వారాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేసింది. ఇదిలావుంటే బిఆర్ఎస్ నేత హరీష్ రావు హుటాహుటిన ఢిల్లీకి వెళ్లారు. ఈ పిటిషన్ దాఖలు చేయడమే గాకుండా కెటిఆర్ విసయంలో లీగల్‌గా చర్చించేందుకే అని తెలుస్తోంది.

## హైదరాబాద్‌లో బీదర్ దొంగల కాల్పులు

**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో:** హైదరాబాద్ నడిబొడ్డు అఫ్జల్ గంజ్‌లో కాల్పులు కలకలం రేపాయి. బీదర్ పోలీసులపై ఏటీఎం దొంగల ముఠా కాల్పులు జరిపింది. పోలీసులపై మూడు రౌండ్లు ÷రిరగ్ చేసిన దుండగులు అఫ్జల్ గంజ్‌లోని ఓ ట్రావెల్స్ ఆఫీసులోకి పారిపోయారు. సమాచారం అందుకున్న లోకల్ పోలీసులు రంగంలోకి దిగి నిందితులను పట్టుకునేందుకు వేట కొనసాగిస్తున్నారు. గురువారం ఉదయం కర్ణాటకలోని బీదర్‌లో ఓ ఏటీఎం క్యాష్ వ్యాన్‌పై దొంగల ముఠా కాల్పులు జరిపారు. ఈ కాలుల్లో ఇద్దరు సెక్యూరిటీ సిబ్బంది అక్కడికక్కడే మృతి చెందారు. డబ్బులతో పరారైన దొంగల ముఠా హైదరాబాద్?కు వచ్చారు. సమాచారం అందుకున్న బీదర్ పోలీసులు నిందితులను పట్టుకునేందుకు హైదరాబాద్?కు వచ్చారు. అఫ్జల్ గంజ్?లో తలదాచుకున్న దొంగలు బీదర్ పోలీసులను చూసి వారిపై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఓ బస్ క్లీనర్ గాయపడ్డట్లు సమాచారం. పోలీసుల నుండి తప్పించుకునేందుకు మూడు రౌండ్ల కాల్పులు జరిపిన దొంగల ముఠా.. పక్కనే ఉన్నా ఓ ట్రావెల్స్ ఆఫీసులోకి పారిపోయారు. కాల్పుల ఘటనతో అప్రమత్తమైన సిటీ పోలీసులు.. నిందితులను పట్టుకునేందుకు రంగంలోకి దిగారు.

## విదేశీ పర్యటనకు సీఎం రేవంత్‌రెడ్డి

### 19వ తేదీ వరకు పర్యటన

**ప్రజానావ, ఖైరతాబాద్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి విదేశీ పర్యటనకు వెళ్తున్నారు. ఆరు రోజులపాటు విదేశాల్లోనే ఉండనున్నారు. గురువారం రాత్రి ఢిల్లీ నుంచి బయల్దేరనున్న సీఎం రేవంత్ బృందం.. ముందుగా సింగపూర్‌కు చేరుకుంటుంది. మూడు రోజుల పాటు అక్కడే ఉండనున్నారు. అనంతరం దావోస్‌కు వెళ్లనున్నారు. ఈ నెల 20 నుంచి 22వ తేదీ వరకు జరుగనున్న వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో పాల్గొంటారు. ఈ పర్యటనలో మంత్రి శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ఉంటారు. గురువారం రాత్రి 10 గంటలకు ఢిల్లీ నుంచి బయల్దేరనున్న ముఖ్యమంత్రి ముందుగా సింగపూర్‌కు చేరుకుంటారు. 17, 18, 19 తేదీల్లో అక్కడ పర్యటిస్తారు. రాష్ట్రంలో పెట్టుబడులకు సంబంధించి వివిధ కంపెనీల ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతారు. ఈ సందర్భంగా ప్రపంచంలో పేరొందిన సింగపూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌ని సందర్శిస్తారు. నైపుణ్య అభివృద్ధికి ఆ యూనివర్సిటీ ఎంచుకున్న కోర్సులు, అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేస్తారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి సహకారం అందించేందుకు సింగపూర్ ఐటీఈతో ఒప్పందం చేసుకుంటారు. సింగపూర్‌లో రివర్ ఫ్రంట్‌ను సందర్శిస్తారు. ప్రపంచస్థాయిలో మూసీ పునరుజ్జీవనం చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తున్నందున అక్కడి రివర్ ఫ్రంట్ ఏరియా అభివృద్ధి చేసిన తీరుతెన్నులను పరిశీలిస్తారు. సింగపూర్ పర్యటన అనంతరం ముఖ్యమంత్రి బృందం 20వ తేదీ ఉదయం దావోస్‌కు చేరుకుంటుంది. 20 నుంచి 22వ తేదీ వరకు వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సు 2025లో పాల్గొంటారు. పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసేందుకు దావోస్ పర్యటనను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా భావిస్తోంది. గత ఏడాది దావోస్ పర్యటన సందర్భంగా రాష్ట్రానికి రూ.40 వేల కోట్ల పెట్టుబడులను ప్రభుత్వం సమీకరించింది. ఈ సారి అంతకుమించిన పెట్టుబడుల లక్ష్యంగా తమ పర్యటన కొనసాగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవలే అధికారులతో సమీక్షలో వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులతో అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలు పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శిస్తాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్లోబల్ కెపాబులిటీ సెంటర్లకు హైదరాబాద్ అడ్డాగా మారింది. ఐటీ, ఏఐ, ఫార్మా, మాన్యుఫాక్చరింగ్ రంగాలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాలతో పాటు ఇటీవల ప్రకటించిన పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి విధానం (క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ) పై ప్రముఖ కంపెనీలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. హైదరాబాద్ లో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి, వరల్డ్ క్లాస్ సిటీగా గ్రేటర్ సిటిలో ఎలివేటేడ్ కారిడార్లు, రేడియల్ రోడ్లు, మెట్రో విస్తరణ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులు దేశవ్యాప్తంగా అందరినీ ఆకర్షిస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలి ఏడాదిలో చేపట్టిన విదేశీ పర్యటనలన్నీ విజయవంతమయ్యాయి. గత ఏడాది దావోస్ పర్యటనతో పాటు అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలతో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి. దేశంలో అద్భుతమైన ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న తెలంగాణకు భారీగా పెట్టుబడులు సమీకరించే లక్ష్యంతో సీఎం నేతృత్వంలోని రాష్ట్ర ప్రతినిధి బృందం ఈ విదేశీ పర్యటనకు బయల్దేరుతుంది.

## ముంబై సురక్షితం కాదనడం సరికాదు

### సైఫ్ ఘటనలో విమర్శలపై సిఎం ఫడ్నవీస్



**ముంబై:** బాలీవుడ్ నటుడు.. సైఫ్ అలీఖాన్ మీద దాడి జరిగిన క్రమంలో వస్తున్న విమర్శలపై సిఎం దేవేంద్ర ఫడ్నవీస్ తీవ్రంగా స్పందించారు. ముంబై సేఫ్ కాదంటూ చేస్తున్న విమర్శలను తోసిపుచ్చారు. ఇలాంటి వ్యాఖ్యలతో గందరోగళాన్ని సృష్టించవద్దని సిఎం అన్నారు. సైఫ్‌పై గుర్తుతెలియని వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. గురువారం తెల్లవారుజామున ముంబై బాంద్రాలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్‌పై దాడి చేశాడు. దీంతో ఆయన ఒంటిపై ఆరుచోట్ల గాయాలయ్యాయి. దీంతో కుటుంబ సభ్యులు ఆయనను హుటాహుటిన లీలావతి దవాఖానకు తరలించారు. గాయలతో ఉన్న సైఫ్‌కి వైద్యులు సర్జరీ చేయగా.. విజయవంతగా పూర్తయినట్లు తెలిసింది. దీంతో సైఫ్ ప్రమాదం నుంచి బయటపడినట్లు ఆసుపత్రి సిబ్బంది వెల్లడించింది. అయితే సైఫ్ అలీఖాన్‌పై దాడి జరిగిన అనంతరం ముంబై సురక్షితం కాదనే ట్రెండ్ మొదలైంది. ఇప్పటికే ముంబైలో మహారాష్ట్ర మాజీ మంత్రి బాబా సిద్ధిఖీని కాల్చి చంపిన లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ అనంతరం కండల వీరుడు సల్మాన్ ఖాన్ చంపేస్తామంటూ వార్నింగ్ ఇచ్చింది. ఇప్పుడు తాజాగా సైఫ్ అలీఖాన్‌పై కూడా దాడి జరగడంతో సెలబ్రిటీలకే రక్షణ లేకపోతే ఇక సాధారణ ప్రజల పరిస్థితి ఏంటి అని అటు సీని ప్రముఖులతో పాటు కొందరు ప్రతిపక్ష నేతలు ప్రశ్నిస్తున్నారు. అయితే ఈ వ్యాఖ్యలపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ తాజాగా స్పందించారు. సైఫ్ అలీఖాన్‌పై దాడి జరగడం ఆందోళన కలిగించే విషయమే కానీ ఈ విషయం వలన ముంబైని సురక్షితం కాదని అనడం తప్పు. దేశంలోని అన్ని మెగాసిటీల్లో కెల్లా ముంబయి సురక్షితమైనది. అప్పుడప్పుడు ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయనేది వాస్తవమే. వీటిని నిరోధించడానికి అలాగే భద్రతా చర్యలను పెంచడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ముంబై పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ద్వారా దాడి చేసిన వ్యక్తిని గుర్తించారు, దర్యాప్తు కొనసాగుతోంది! అంటూ ఫడణవీస్ చెప్పుకోచ్చారు.

## మెచ్చుకోలు మానండి

### అధికారులకు మంత్రి సీతక్క సూచనలు



**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో:** మంత్రుల మెప్పుకోసం వాస్తవాలను దాచి పెట్టొద్దు, శాఖపరంగా వాస్తవాలనే నివేదించాలి, అధికారులు, అమాత్యులు వేర్వురు కాదు, మీరు పొరపాట్లు చేసి మమ్మల్ని ఇబ్బందుల పాలు చేయొద్దు..ఎవరూ తప్పులు చేయొద్దు, జైలు పాలు కావద్దు' అని మంత్రి సీతక్క అధికారులను సున్నితంగా హెచ్చరించారు. అధికారులంతా నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా పని చేయాలని సూచించారు. రాష్ట్ర సచివాలయంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలపై గురువారం మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రి సీతక్క మాట్లాడుతూ అధికారులు నిబద్ధతతో పనిచేసి శాఖ గౌరవాన్ని నిలబెట్టాలన్నారు. శాఖకు వన్నె తెచ్చేలా పనిచేయాలని సూచించారు. కింది ఉద్యోగులతో సంప్రదింపులు జరిపి వారి సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో పెండింగ్ బిల్లుల చెల్లింపు పక్రియ ప్రారంభమైందని తెలిపారు. రూ.300 కోట్ల ఎన్ఆర్ఈజీఏ బిల్లులను నిన్న విడుదల చేశామని మంత్రి సీతక్క వెల్లడించారు. అలాగే మల్టీ పర్పస్ వర్కర్ల వేతన బకాయిలను కూడా విడుదల చేశామని తెలిపారు.పంచాయతీరాజ్ శాఖ తరహాలోనే ప్రతి విభాగంలో ఉద్యోగ సమస్యలను ఆన్‌లైన్‌లో పరిష్కరించే విధానాన్ని అవలంబించాలని అన్నారు. అర్హులైన ప్రతి గర్భిణీ, బాలింత, చిన్నారికి పోషకాహారం అందించాలని సూచించారు. ఆ దిశలో జిల్లా సంక్షేమ అధికారులను సిద్ధనీ చేయాలని మంత్రి సీతక్క చెప్పారు. అంగన్వాడీ సేవలపై చిన్నారుల తల్లిదండ్రుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటామని అన్నారు. ప్రతి నెలలో ఒకసారి ఫోన్ ఇన్ విత్ పేరెంట్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని మంత్రి చెప్పారు. తల్లిదండ్రుల అభిప్రాయాల మేరకు అంగన్వాడీ సిబ్బందిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అంగన్వాడీకి వచ్చే గర్భిణులు కింద కూర్చోవడానికి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారి ఇబ్బందులను తొలగించే విధంగా అంగన్వాడి కేంద్రాల్లో బెంచీలు ఏర్పాటు చేయాలని సూచించారు. దివ్యాంగుల పరికరాల కోసం తెలంగాణ చరిత్రలో ఎప్పుడు లేని విధంగా రూ.50 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలోని డ్రైవ్ నిర్వహించి దివ్యాంగులకు పరికరాలను అందజేస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి దివ్యాంగులకు పరికరాలను అందజేస్తామని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో చివరి త్రైమాసికంలో ఉన్నందున బడ్జెట్‌ను పూర్తిస్థాయిలో వినియోగించుకునే విధంగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి లోకేశ్‌కుమార్, డైరక్టర్ డా.సృజన, తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖులకు భద్రత లేకుండా పోయింది

### బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి ■ పలువురు రాజకీయ నేతల విమర్శలు

**ముంబై:** బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై జరిగిన దాడిపై శివసేన (యూబీటీ) రాజ్యసభ ఎంపీ ప్రియాంక చతుర్వేది స్పందించారు. మహాయుతి పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలు విఫలమయ్యాయని ఆరోపించారు. ముంబయిలో ప్రముఖులపై వరుసగా దాడులు జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవట్లేదని ప్రియాంక మండిపడ్డారు. బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ వంటి సెలబ్రిటీలకే రక్షణ లేకపోతే.. ఇక సాధారణ ప్రజల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఎన్సీపీ (అజిత్ పవార్) వర్గం నేత బాబా సిద్ధిఖీ హత్య కేసులో న్యాయం కోసం ఆయన కుటుంబం ఇంకా వేచి చూస్తోందని అన్నారు. నటుడు సల్మాన్ ఖాన్‌పై హత్యా ప్రయత్నాలు జరుగుతున్నా.. ప్రభుత్వం తగిన రక్షణ కల్పించకపోవడంతో ఆయన బాంద్రాలోని తన ఇంటికి బుల్లెట్ ప్రూఫ్ ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. ప్రముఖులు ఉండే ప్రాంతాలలో కూడా ప్రభుత్వం తగిన భద్రత ఏర్పాట్లు చేయలేదని విమర్శించారు. బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వ ఉదాసీనత కారణంగా నిందితులు చట్టానికి భయపడట్లేదు. ప్రముఖులపై జరుగుతున్న వరుస దాడులే దీనికి నిదర్శనం. ఎన్సీపీ(ఎస్పీ) ప్రతినిధి అన్నారు. సైఫ్‌పై జరిగిన దాడితో తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యాను. ముంబయిలో అసలు ఏం జరుగుతుందో అర్థం కావట్లేదు. సెలబ్రిటీల నివాసాలు అధికంగా ఉండే సురక్షిత ప్రాంతమైన బాద్రాలో ఇటువంటి ఘటన జరగడం ఆందోళనకరం. ముంబయిలో హింస, దోపిడీలు, దాడులు వంటి ఘటనలు ఈ మధ్య తరచూ వెలుగులోకి వస్తున్నాయి. వీటి నివారణకు ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుందనే విషయంపై ప్రజలకు సమాధానం చెప్పాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే వర్ష అన్నారు. సైఫ్ అలీఖాన్‌పై దాడి గురించి వినగానే షాక్ అయ్యాను. ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని బెంగాల్ సిఎం మమతా బెనర్జీ అన్నారు. ఇంత సురక్షిత ప్రదేశంలో ఉంటున్నా.. ప్రముఖ నటుడిపై దాడి జరగడం ఆందోళనకరం. గతంలోనూ సల్మాన్ ఖాన్ నివాసంపై కాల్పులు జరిగాయి. ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీ మరణించారు. దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై భద్రతా అంశంలో ప్రశ్నలు తలెత్తున్నాయి. గుజరాత్ జైల్లో ఉన్న గ్యాంగ్‌స్టర్ నిర్భయంగా తన కార్యకలాపాలు కొనసాగిస్తున్నాడు. సెలబ్రిటీలకే ప్రభుత్వం భద్రత కల్పించలేకపోతే.. ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని- ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. రాష్ట్రంలో ఎవరికీ భద్రత లేదు. సాధారణ వ్యక్తులను పక్కన పెట్టండి. సొంత భద్రత ఉన్న సెలబ్రిటీలకు కూడా రక్షణ లేదు. ఒక పద్మశ్రీ గ్రహీతకు ప్రభుత్వం ఇచ్చే రక్షణ ఇదేనా? రాష్ట్రంలోని పోలీసులు అందరూ అధికార నాయకుల నివాసాల వద్ద ఉంటే రాష్ట్ర శాంతిభద్రతలను ఎవరు చూస్తారని సంజయ్ రౌత్ అన్నారు. సైఫ్ అలీఖాన్ వంటి పెద్ద స్టార్‌పై దాడి జరగడం దురదృష్టకరం. దీనికి కారణమైన వారిపై పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రముఖులకు, ప్రజలకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సుప్రియా సూలే అన్నారు. ఈ ఘటనపై భాజపా ఎమ్మెల్యే రామ్ కదమ్ మాట్లాడుతూ నటుడిపై దాడి కేసులో పోలీసుల విచారణ కొనసాగుతోందన్నారు. నిందితులను ఎట్టి పరిస్థితుల్లో విడిచిపెట్టమని.. వారిపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు. దోపిడీ చేయాలనే ఉద్దేశంతో దుండగుడు ఇంట్లోకి ప్రవేశించినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని తెలిపారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# పాతపాటే పాడిన కేటీఆర్

- హైదరాబాద్ బ్రాండ్‌ను పెంచిన ఘనత నాదే
- ఫార్ములా ఈ కార్ కేసులో పైసా అవినీతి లేదు
- చిల్లర కేసులకు భయపడేది లేదంటూ పోస్ట్



**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో:** ఈడీ విచారణకు ముందు ఫార్ములా కేసుపై మాజీ మంత్రి కెటిఆర్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. రేవంత్ రెడ్డి టార్గెట్‌గా సంచలన కామెంట్స్ చేశారు. ఫార్ములా–ఈని తెలంగాణకు తీసుకువచ్చి ప్రపంచ పటంలో హైదరాబాద్ నగరాన్ని నిలపడం మంత్రిగా తాను తీసుకున్న గొప్ప నిర్ణయాల్లో ఒకటిగా నిలుస్తుందన్నారు. ఈ రేసు సందర్భంగా అంతర్జాతీయ రేసర్లు, ఈ–మొబిలిటీ రంగానికి చెందిన ప్రముఖులు హైదరాబాద్ నగరాన్ని ప్రశంసలతో ముంచెత్తడం జరిగిందని గుర్తుచేశారు. ఎన్ని రకాల చిల్లర కేసులు, బురదజల్లే కార్యక్రమాలు, రాజకీయ వేధింపులకు పాల్పడినా ఈ రేసు ద్వారా సాధించిన విజయాలను తగ్గించలేవని తెలిపారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం ఈడీ విచారణకు హాజరయ్యారు. ఫార్ములా ఈ కార్ రేసు కేసులో కేటీఆర్‌ను ఈడీ అధికారులు ప్రశ్నించనున్నారు. ఉదయం 10:30 గంటలకు ఈడీ ముందు విచారణకు హాజరుకానున్న సందర్భంగా కేటీఆర్ ఎక్స్ వేదికగా ఈ కామెంట్స్ చేశారు. మంత్రిగా ఉన్నా లేకున్నా బ్రాండ్ హైదరాబాద్‌ను పెంపొందించడమే ఎల్లవేళలా ముఖ్యమైన అంశంగా తాను భావిస్తానని వెల్లడించారు. ఫార్ములా – ఈరేసు హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ క్రీడా పటంలో నిలిపిందని చెప్పుకొచ్చారు. ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించేందుకు విజన్, నిబద్ధత, హైదరాబాద్ నగరం అంటే అమితమైన ప్రేమ ఉండాలని.. అందుకే ఒక విషయాన్ని స్పష్టం చేస్తున్నానన్నారు. ప్రభుత్వం పంపిన 46 కోట్ల రూపాయల డబ్బులు ఫార్ములా–ఈ సంస్థకు అత్యంత పారదర్శకంగా బదిలీ చేయడం జరిగిందని తెలిపారు. కేవలం బ్యాంక్ లావాదేవీగా స్పష్టమైన రికార్డు ఉందన్నారు. ఒక్క రూపాయి కూడా వృధా కాలేదని, ప్రతీనయా పైసాకు లెక్క ఉందని స్పష్టం చేశారు. మరి అలాంటప్పుడు ఇందులో అవినీతి, మనీలాండరింగ్ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న అసంబద్ధమైన రేసు రద్దు నిర్ణయం వల్లనే రాష్ట్ర ఖజానాకు నష్టం వాటిల్లిందని అన్నారు. ఎలాంటి తప్పు లేకున్నా కేవలం రాజకీయ వేధింపుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టు, కేసులు, విచారణల పేరుతో ఈ అంశాన్ని లాగుతోందని మండిపడ్డారు. కచ్చితంగా ఈ అంశంలో నిజమే గెలుస్తుందని... ఇదే అంశాన్ని రాష్ట్ర ప్రజలు, కోర్టులు కూడా త్వరలో తెలుసుకుంటాయన్నారు. అప్పటిదాకా న్యాయం కోసం తమ పోరాటం కొనసాగుతూనే ఉ ంటుందని స్పష్టం చేస్తూ కేటీఆర్ ట్వీట్ చేశారు. ఇదిలావుంటే ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారానికి సంబంధించి కేటీఆర్ గురువారం ఉదయం ఈడీ విచారణకు హాజరయ్యారు. గచ్చిబౌలిలోని ఆయన నివాసం నుంచి బయలుదేరి నేరుగా ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలోనే బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయం ముందు భారీ బందోబస్తు చేపట్టారు. దాదాపు 200 మంది పోలీసులు అక్కడ మోహరించారు. అటు, ఈడీ కార్యాలయం వద్ద అధిక సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు చేరుకోగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో వారి మధ్య వాగ్వాదం జరిగి తోపులాట చోటు చేసుకుంది. దీంతో అక్కడి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఫార్ములా ఈ రేస్‌లో వ్యవహారానికి సంబంధించి ఏసీబీ దర్యాప్తు చేస్తుండగా.. ఇందులో ఆర్బీఐ అనుమతి లేకుండా విదేశీ సంస్థకు నిదుల చెల్లింపుపై ఈడీ మరో కేసు నమోదు చేసింది. ఇదే కేసులో ఇప్పటికే అప్పటి పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలను ఈడీ విచారించింది. కాగా.. ఏసీబీ తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టేయాలని కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించగా.. ఈ నిర్ణయాన్ని ఆయన సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. అయితే, ఈ పిటిషన్‌ను సైతం సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. 'డిస్మిస్డ్ యూజ్ విత్‌డ్రాన్'గా ప్రకటిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. హెచ్ఎండీఏ ఖాతా నుంచి విదేశీ సంస్థకు నిధుల బదిలీపై ఈడీ అధికారులు ఆరా తీస్తున్నారు. విదేశీ సంస్థకు రూ.45.7 కోట్ల బదిలీ వ్యవహారంపై కేటీఆర్‌ను ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో ఇప్పటికే అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఈడీ అధికారులు విచారిస్తున్నారు. కాగా, ఈడీ విచారణకు హాజరయ్యే ముందు ట్విట్టర్ వేదికగా కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెడుతున్న కేసులు ఘనతను తుడిచేయలేవని అన్నారు. 'హైదరాబాద్‌లో ఫార్ములా ఈ రేస్ నిర్వహణ అనేది మంత్రిగా తాను తీసుకున్న నిర్ణయాల్లో ఒకటి. ఆనాడు రేసర్లు అంతా హైదరాబాద్ నగరాన్ని కీర్తించారు. ఎలాంటి అవినీతి జరగకున్నా కేసులు, కోర్టులంటూ రాజకీయ వేధింపులకు గురి చేస్తున్నారు. కచ్చితంగా ఈ అంశంలో నిజమే గెలుస్తుంది. తప్పు లేకపోయినా ఏదో కాలం వెల్లదీసేలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోంది. త్వరలోనే తప్పకుండా నిజం తెలుస్తుంది.' అని కేటీఆర్ పేర్కొన్నారు.

## ఏసీబీ ప్రశ్నలనే తిప్పితిప్పి అడిగారు

**న్యూఢిల్లీ :** ఏసీబీ అధికారులు అడిగిన ప్రశ్నలనే.. తాజాగా ఈడీ అధికారులు తిప్పితిప్పి అడిగారని కేటీఆర్ తెలిపారు. దాదాపు 7గంటల పాటు ఈడీ విచారణ అనంతరం కార్యాలయం నుంచి బయటకు వచ్చిన తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. లై డిటెక్టర్ పరీక్షకు నేను సిద్ధం.. రేవంత్‌రెడ్డి సిద్ధమా అని ప్రశ్నించారు. కోర్టులు, జడ్జిలపై నమ్మకం ఉందని, న్యాయమే గెలుస్తుందని వ్యాఖ్యానించారు. తప్పు చేయలేదు.. చేయబోను. తప్పు చేశానని నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధం అని కేటీఆర్ తెలిపారు. 'రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే నాపై తప్పుడు కేసులు పెట్టారు. దర్యాప్తు సంస్థలు, విచారణ అధికారులపై ఉన్న గౌరవంతో ఏ తప్పు చేయకపోయినా ఏసీబీ, ఈడీ విచారణకు హాజరయ్యా. రెండు సంస్థలు కూడా ఒకే రకమైన ప్రశ్నలు తిప్పి తిప్పి అడిగారు. అన్నింటికీ సమాధానమిచ్చా. ఎన్నిసార్లు పిలిచినా విచారణకు వస్తా.. ఎన్ని ప్రశ్నలు వేసినా సమాధానాలు చెబుతా. భారత రాజ్యాంగం, న్యాయ వ్యవస్థను గౌరవిస్తా. విచారణకు పూర్తిగా సహకరిస్తానని అన్నారు. నాకు ఒక విషయంలో ఇబ్బందిగా ఉంది. ఇవాళ ఉదయం పేపర్‌లో చూశా. ఫార్ములా ఈ–రేస్ కేసు విచారణకు రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లు ఖర్చవుతుందని తెలిసింది. అందుకే సీఎం రేవంత్‌రెడ్డికి ఒక మాట చెబుతున్నా. మీపై ఏసీబీ, ఈడీ కేసులున్నాయని.. నాపైనా పెట్టించారు. మీరు దొరికిపోయారు.. నేను నిజాయతీ గల వ్యక్తిని. కేసులన్నింటినీ ఎదుర్కొంటా. విచారణ పేరుతో ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయొద్దు. ఈ డబ్బుతో ఇంకొక 500 మంది రైతులకు రుణమాఫీ చేయొచ్చు. న్యాయమూర్తి, మీడియా ముందు లై డిటెక్టర్ పరీక్షకు నేను సిద్ధం.. సీఎం రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారా? రాష్ట్ర ప్రజలందరూ చూస్తుండగానే విచారణ జరగాలి. ఇలా చేస్తే నిజాలు బయటకు వస్తాయి. ప్రజాధనం కూడా వృథా కాదు. కక్ష సాధింపు విచారణ మంచిది కాదు. త్వరలోనే వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయి. మళ్లీ విచారణకు రావాలని ఈడీ అధికారులు చెప్పలేదు. పిలిస్తే తప్పకుండా హాజరవుతా' అని కేటీఆర్ తెలిపారు.

# ఢిల్లీలో బిజీగా రేవంత్

**కేంద్రమంత్రులతో వరుస భేటీలు**

**అటవీభూముల బదలాయింపుపై బూపేంద్రయాదవ్‌తో ప్రస్తావన**



**న్యూఢిల్లీ :** ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రులు భూపేందర్ యాదవ్, కుమారస్వామితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. రీజనల్ రింగ్ రోడ్, పర్యాటక శాఖకు సంబంధించి కొన్ని అటవీ భూముల నుంచి అభివృద్ధి పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే పంపించిన ప్రతిపాదనలను..వారితో చర్చించారు. ఇప్పటికే పంపించిన ప్రతిపాదనలను వెంటనే క్లియర్ చేయాలని భూపేందర్ యాదవ్‌ను సీఎం రేవంత్, మంత్రి కొండా సురేఖ కోరారు. దీనికి భూపేంద్ర యాదవ్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకి అవకాశాలు, భారీ పరిశ్రమలకు సంబంధించి ప్రోత్సాహకాల కోసం కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామిని కోరినట్టు తెలుస్తోంది.కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ తో భేటీ అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. ఇకపోతే పెట్టుబడులే లక్ష్యంగా సీఎం రేవంత్ బృందం విదేశాల్లో పర్యటించనుంది. ముందుగా సింగపూర్‌కి వెళ్తారు. మూడు రోజుల పాటు అక్కడ పర్యటిస్తారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన సింగపూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌ను సందర్శిస్తారు. నైపుణ్య అభివృద్ధికి సంబంధించిన కోర్సులు, విధానాలపై అధ్యయనం చేస్తారు. తెలంగాణలో నూతనంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ కోసం సింగపూర్ ఐటీఈతో ఒప్పందం చేసుకోనున్నారు. అలాగే సింగపూర్ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్‌ను పరిశీలిస్తారు. మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్‌కి ఆ .. రివర్ ఫ్రంట్ అభివృద్ధి మోడల్‌ను అనుసరించేందుకు ప్రణాళికలు రూపొందించనున్నారు.

## కృష్ణాజలాల పంపిణీలో కీలక నిర్ణయం

**ప్రజానావ, ఖైరతాబాద్:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య కృష్ణా జలాల పంపిణీ వ్యవహా రంలో ట్రైబ్యునల్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం సమర్పించిన 'అదనపు టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్'పై మొదట విచారణ చేపట్టాలని ట్రైబ్యునల్ నిర్ణయం తీసుకుంది. పునర్విభజన చట్టంలోని మూడో సెక్షన్ ప్రకారం రెండు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పంపిణీ అంశంపై మొదట వాదనలు వింటామని స్పష్టం చేసింది. 811 టీఎంసీల్లో రెండు రాష్ట్రాల వాటా తేల్చడం ముఖ్యమని ట్రైబ్యునల్ పేర్కొంది. మూడో సెక్షన్ ప్రకారం రెండు రాష్ట్రాలకు కేటాయింపులపై ఫిబ్రవరి 19 నుంచి 21 వరకు వాదనలు వింటామని తెలిపింది. ఆ తర్వాతే 89వ సెక్షన్ ప్రకారం ప్రాజెక్టుల వారీగా కేటాయింపుపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది.

## ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్

**12మంది మావోలు హతమైనట్లు ప్రకటన**

**రాయపూర్:** ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గురువారం ఛత్తీస్‌గఢ్‌లోని దక్షిణ బస్తర్ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మరణించినట్లు పోలీసులు తెలిపారు. అంతకుముందు రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో జరిగిన ఐఈడీ పేలుడులో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. నక్సల్స్ ప్రతిచోటా ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప÷–లోజివ్ డివైజ్‌లను (ఐఈడీ) అమర్చారని, బీజాపూర్ నక్సల్స్ దాడి పిరికిపంద చర్య అని ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సీఎం విజయ్ శర్మ అన్నారు. ఇటీవల చాలా మంది ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు లొంగిపోయారు. అలా లొంగిపోయిన వారికి ప్రభుత్వం ఉపాధి కల్పిస్తోంది. గతేడాది భారీగా ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఈ ఘటనల్లో అనేక మంది మావోయిస్టులు హతం అయ్యారు. ఇక కొత్త సంవత్సరంలో ఇది భారీ ఎన్‌కౌంటర్‌గా చెప్పొచ్చు.

## నీట్ యూజీ పరీక్షలపై కీలక నిర్ణయం

**ఒకే రోజు.. ఒకే షిఫ్టులో పరీక్షల నిర్వహణ**

**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే నీట్ యూజీ పరీక్షలు నిర్వహణపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. పెన్–పేపర్ పద్ధతిలోనే నిర్వహించనున్నట్లు ప్రకటించింది. దేశమంతా ఒకే రోజు.. ఒకే షిఫ్టులో ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. కేంద్ర విద్య, ఆరోగ్యశాఖల మధ్య సుదీర్ఘ సంప్రదింపుల అనంతరం చివరకు ఓఎంఆర్ పద్ధతిలో నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపింది. 'నేషనల్ మెడికల్ కమిషన్ నిర్ణయం ప్రకారం.. నీట్ యూజీ పరీక్ష పెన్, పేపర్ పద్ధతిలో నిర్వహిస్తాం. ఒకేరోజు, ఒకే షిఫ్టులో ఈ పరీక్ష ఉంటుంది' అని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అధికారి వెల్లడించారు. దేశంలో అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు హాజరయ్యే పరీక్షగా నీట్ యూజీ నిలుస్తోంది. 2024లో 24లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్ష రాశారు. జేఈఈ మెయిన్ తరహాలోనే ఈసారి (2025) కూడా నీట్ యూజీని ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలని ఎన్‌టీఏ భావిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఇస్రో మాజీ ఛైర్మన్ కస్తూరి రంగన్ ఛైర్మన్‌గా నియమించిన నిపుణుల కమిటీ సైతం ఆన్‌లైన్ విధానం (కంప్యూటర్ బేస్డ్ టెస్ట్)లో నీట్ నిర్వహించాలని సిఫారసు చేసింది. అయితే, తాజాగా కేంద్ర విద్య, ఆరోగ్యశాఖలు జరిపిన విస్తృత చర్చల్లో ఓఎంఆర్ పద్ధతికే మొగ్గుచూపుతూ నిర్ణయం తీసుకున్నారు.

# ఏపీ బనకచర్లపై తెలంగాణ అభ్యంతరాలు

**ముందస్తు సమాచారం ఇవ్వక పోవడంపై ఆగ్రహం**

**మరోమారు రెండు రాష్ట్రాల మధ్య పెరగనున్న వైరం**



**ప్రజానావ, విజయవాడ:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వంతీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. దీన్ని వ్యతిరేకిస్తూ ఏపీతోపాటు కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాయాలని నిర్ణయించింది. విభజన చట్టం ప్రకారం ఏదైనా నదిపై ప్రాజెక్టు నిర్మించాలంటే పొరుగు రాష్ట్రానికి సమాచారం ఇవ్వాలని, అయితే అది ఇవ్వకుండానే ప్రాజెక్టు ప్రకటన చేశారని తెలంగాణ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. బనకచర్ల ప్రాజెక్టు తెలంగాణ, ఏపీ ప్రభుత్వాల మధ్య తాజా వివాదానికి కారణమయ్యేలా ఉంది. దీనిపై పోరాటం చేయాలని రేవంత్ రెడ్డి సర్కారు నిర్ణయించింది. నదుల అనసంధానం చేస్తామని ఇప్పటికే ప్రటించిన చంద్రబాబు ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టును ప్రకటించారు. తమను సంప్రదించకుండా ఇలా ప్రాజెక్టు ప్రకటించడంపై అప్పట్లోనే అభ్యంతరం వ్యక్తం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం దీనిపై కేంద్ర స్థాయిలో పోరాటానికి సిద్ధమైంది. ఏపీ చేపట్టే నదుల అనుసంధాన ప్రాజెక్ట్ బనకచర్లపై అభ్యంతరం చెబుతూ కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి, గోదావరి, కృష్ణా నది యాజమాన్య బోర్డుకు ఘాటైన లేఖ రాయాలని అధికారులకు రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రాజెక్టును తెలంగాణ ఎందుకు అభ్యంతరం చెబుతోంది... అనే వివరాలు తెలియజేస్తూ లేఖలు రాయాలని స్పష్టం చేశారు. రెండు రాష్ట్రాల్లో ఏ రాష్ట్రమైనా, ఏ నదిపైనైనా ప్రాజెక్టు చేపడితే జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ సహా పొరుగు రాష్ట్రానికి సమాచారం ఇవ్వాలని ఏపీ పునర్విభజన చట్టం స్పష్టం చేస్తోందని అంటోంది తెలంగాణ. ఇదే విషయాన్ని లేఖలో రాయాలని నిర్ణయించారు. బుధవారం నీటి పారుదల శాఖపై సమీక్ష నిర్వహించిన రేవంత్ రెడ్డి బనకచర్లపై అభ్యంతరం తెలియజేస్తూ లేఖ రాయాలని అధికారులు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహా నీటిపారుదల శాఖకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. కృష్ణా నదీ జలాల విషయంలో కూడా రాజీ పడే ప్రసక్తి వద్దని సూచించారు. ట్రైబ్యునల్స్‌లో గట్టి వాదనలు వినిపించాలని స్పష్టంచేశారు. ఐఎస్ఆర్‌డబ్ల్యూడీఏ–1956 సెక్షన్ 3 ప్రకారం జలాలు కేటాయించేలా వాదించాలన్నారు. పోలవరం ప్రాజెక్టు వల్ల ముప్పు అంశంపై కూడా హైదరాబాద్ ఐఐటీతో చేయిస్తున్న స్టడీ విలైనంత త్వరగా పూర్తి చేయాలని రేవంత్ స్పష్టం చేశారు. తెలంగాణలో మిగిలిన పెండింగ్ ప్రాజెక్టులు, వాటి అనుమతుల విషయంలో పక్రియను వేగవంతం చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# సైఫ్ ఇంటికి పోలీస్ ఆఫీసర్ దయానాయక్

- ఘటనపై ఆరా తీసినట్లు సమాచారం



**ముంబై:** ముంబైలోని యాక్టర్ సైఫ్ అలీఖాన్ ఇంట్లోకి చొరబడి.. అతనిపై కత్తితో దాడి చేసిన తర్వాత.. ఊహించని విధంగా ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ ఆఫీసర్ దయానాయక్.. సైఫ్ అలీఖాన్ ఇంటికి చేరున్నారు. సైఫ్ అలీఖాన్ పై దాడి ఘటనను మహారాష్ట్ర సర్కార్ సీరియస్ గా తీసుకున్నది. ఈ క్రమంలోనే విచారణ మొదలుపెట్టేసింది. ఊహించని విధంగా.. 2025, జనవరి 16వ తేదీ మధ్యాహ్నం దయానాయక్ సైఫ్ ఇంటికి వచ్చారు. చాలా సేపు ఇంట్లో తిరిగారు. అక్కడ ఉన్న సిబ్బందిని ప్రశ్నించాడు. విచారణ చేస్తున్న పోలీసు అధికారుల నుంచి దయానాయక్ వివరాలు సేకరించారు. ఇంతకీ ఎవరీ దయానాయక్ అంటారా.. ఎన్ కౌంటర్ స్పెషలిస్ట్. 1990లో చోటారాజన్ గ్యాంగ్ లోని ఇద్దరిని ముంబై సిటీ నడిబొడ్డున ఎన్ కౌంటర్ చేశారు. అప్పుడు మొదలైంది దయానాయక్ ప్రస్తానం.. ఆ తర్వాత ఏకంగా 80 ఎన్ కౌంటర్స్ చేశారు. అండర్ వరల్డ్ లావాదేవీలు, హత్యలు, సుపారీలపై అతనికి ఉన్న నెట్ వర్క్ వల్లే ఇది సాధ్యం అయ్యింది అంటారు. దయానాయక్ ఎన్ కౌంటర్ల తర్వాత ముంబైలో అండర్ వరల్డ్ యాక్టివిటీస్ చాలా వరకు తగ్గాయి అని చెబుతారు. చాలా చాలా రోజుల తర్వాత దయానాయక్ మళ్లీ మీడియా కంట పడ్డారు. సైఫ్ అలీఖాన్ ఇంటికి రావటం చూస్తుంటే.. ఈ దాడి వెనక అండర్ వరల్డ్ మాఫియా హస్తం ఉందా అనే అనుమానాలు, ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సైఫ్ అలీఖాన్ పై దాడి వెనక అండర్ వరల్డ్ మాఫియా హస్తం ఉండే ఉంటుందనే అనుమానాలు.. దయానాయక్ ఎంట్రీ తర్వాత జోరందుకున్నాయి. ఇక దయానాయక్ వచ్చిన ఎంక్వయిరీ విధానం, ప్రశ్నించిన విధానం.. అతని స్టయిల్ అన్ని చూసిన తర్వాత ముంబై మీడియాలోనూ ఇలాంటి డౌట్స్ చాలా చాలా రావటంతోపాటు.. దయానాయక్ ఎంట్రీ ఎందుకు.. ఏం జరిగింది అనే ప్రశ్నలు తలెత్తాయి.

## బొగ్గు కుంభకోణం కేసు నుంచి తప్పుకున్న జడ్జి జస్టిస్ కేవీ విశ్వనాథన్



**న్యూఢిల్లీ:** బొగ్గు కుం భకోణంపై నమో దు అయిన కేసు లపై సుప్రీం కోర్టులో విచారణ జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే ఆ కేసుల్ని విచారిస్తున్న ధర్మాసనం నుంచి సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ కేవీ విశ్వనాథన్ తప్పుకున్నారు. ఓ కేసులో తాను లాయర్‌గా వాదించినట్లు ఆయన పేర్కొన్నారు. బొగ్గు స్కామ్‌పై కేసుల విచారణకు కొత్త ధర్మాసనాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా తెలిపారు. సుప్రీం ధర్మాసనంలో జస్టిస్ సంజయ్ కుమార్ కూడా ఉన్నారు. ఫిబ్రవరి 10వ తేదీ నుంచి జరిగే విచారణల కోసం కొత్త త్రిసభ్య ధర్మాసనాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా వెల్లడించారు. బొగ్గు కుంభకోణాలపై హైకోర్టుల్లో విచారణ చేపట్టరాదు అని గతంలో సుప్రీం పేర్కొన్నది.



# కలవర పెడుతున్న కల్తీ ఆహారం!

భోజన ప్రియులు పెరిగారు. ఇంటివంటకన్నా బయట బిర్యానీలు, కరీలకు ప్రాముఖ్యం పెరిగింది. అలాగే కరీపాయింట్స్ పెరిగాయి. రుచికరమైన హోటళ్లు..అమ్మచేతి వంట అంటూ ప్రచారం సాగిస్తున్నాయి. కానీ ఇలాంటి అనేక హోటళ్లలో పరిశుభ్రత డొల్ల అని ఇటీవల అధికారుల వరుస దాడలతో బట్టబయలు అయ్యింది. పరిశుభ్రత, నాణ్యత అన్నవి పక్కకు పోయాయి. ప్రపంచవ్యాప్తంగా మాంసాహార ప్రియులే ఎక్కువగా ఉంటారు. శాఖాహారం కన్నా మాంసాహారాన్నే చాలా మంది ఇష్టంగా ఆరగిస్తుంటారు.ఆదివారం వచ్చిందంటే చాలు చికెన్ లేదా మటన్ తెచ్చుకోవాల్సిందే. అమ్మ లేదా భార్యతో రుచికరంగా వండించుకుని తినాల్సిందే. ఇటీవల కాలంలో హోటళ్లు విపరీతంగా పెరిగిపోయాయి. స్విగ్గీ, జొమాటో వంటి ఆన్ లైన్ ఎ÷-లాట్ఫామ్స్ వచ్చిన తర్వాత ప్రతి రోజూ నాన్ వెజ్ తినే వారి సంఖ్య బాగా పెరిగిపోతోంది. ఒక్క క్లిక్‌తో బిర్యానీ ఇంటి ముందుకే రావడంతో ఎప్పుడు కావాలంటే అప్పుడు ఆర్డర్ పెట్టుకుని తినేస్తున్నారు. అయినా ఆదివారం రోజును అంతా ఎంతో ప్రత్యేకంగా భావిస్తారు. ఆ రోజు ఇంట్లో కచ్చితంగా నాన్ వెజ్ ఉడకాల్సిందే. లేదంటే ఏదో వెలితిగా అనిపిస్తుంటుంది. రోజు కచ్చితంగా నాన్ వెజ్ తినాల్సిందే అనే విధంగా పరిస్థితి తయారయ్యింది. ఇదే అదనుగా అనేకులు హోల్ బిజినెస్ రంగంలోకి దిగారు. రుచికరమైన, శుచికరమైన వంట అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నారు. కానీ బొద్దింకలు, వెంట్రుకుల, మేకులు, జెర్రీలు ఇలా ఒకటేమిటి రకరకాల వస్తువులు , ప్రాణులు బిర్యానీల్లో దర్శనమిస్తున్నాయి. మాంసాహార ప్రియులకు ఆదివారం ప్రత్యేకమైన రోజు. చాలా దేశాల ప్రభుత్వాలు, ప్రైవేటు సంస్థలు స్థానిక చట్టాల ప్రకారం తమ ఉద్యోగులకు వారానికి ఓ రోజు ఇవ్వాల్సిన సెలవు దినాన్ని ఆదివారంగా ఎంచుకున్నారు. వారం మొత్తం కష్టపడి పని చేసిన ఉద్యోగులు తీవ్రమైన పని ఒత్తిడి, శరీర అలసటతో ఉంటారు. ఆ ఒక్కరోజు మాత్రం కుటుంబసభ్యులతో ఆనందంగా గడుపుతుంటారు. అయితే మానవజాతి ఆవిర్భావం నుంచి నాన్ వెజ్ తినడానికే మనిషి ఎక్కువగా ఇష్టపడుతుంటాడు. అయితే ఆదివారం రోజున తమ కుటుంబసభ్యులతో కలిసి సరదాగా గడిసే సమయంలో మాంసాహారం ఉంటే ఇంక ఆ మజానే వేరుగా ఉంటుంది. అందుకే ఆదివారం రోజున చికెన్, మటన్, చేప వంటి మాంసాహారాలు తినేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తుంటారు. అలాగే పిల్లలు కూడా పాఠశాలలు, కళాశాలలకు వెళ్తూ వారం మొత్తం బిజీబిజీగా ఉంటారు. ఆ ఒక్కరోజే ఇంటి వద్ద ఉంటారు. అందుకే ఈ రోజున నాన్ వెజ్ తినేందుకు ఎక్కువగా మంది మొగ్గు చూపుతుంటారు. ఈ క్రమంలో ఆదివారాలు హోటళ్లకు గిరాకీ పెరుగుతోంది. సంప్రదాయమే కాలక్రమేనా సంస్కృతిగా మారి పోయింది. ఆదివారం మాంసాహారం తినని కుటుంబం అంటూ ఉండదు. దాదాపు ప్రతిఒక్కరూ ముక్క లేనిదే ముద్ద దిగదు అన్నట్లు ఆదివారాన్ని ప్రత్యేకంగా చూస్తారు. ఆ రోజు నాన్ వెజ్ తీసుకురాకపోతే పిల్లలు పెద్ద యుద్ధమే చేస్తుంటారు. దీంతో ఆదివారం నాన్ వెజ్ తినడం తప్పని సరిగా మారిపోయింది. అందుకే ఆదివారం నాడు చికెన్, మటన్ షాపుల ముందు ప్రజలు పెద్దఎత్తున బారులు తీరుతుంటారు. అదేరీతిలో హోటళ్లు కూడా కిక్కిరిసి పోతున్నాయి. ముందే ఆర్డర్ ఇవ్వడం, రిజర్వ్ చేసుకోవడం తప్పనిసరిగా మారింది. అయితే ఎంతో పేరు ప్రఖ్యాతులు ఉన్న హోటళ్లు కూడా శుచి, శుభ్రత, నాణ్యత విషయంలో డొల్ల అని తేలింది. వారి కిచెన్‌లను పరిశీలించినప్పుడు పాచిపోయిన, కాలం చెల్లిన పదార్థాలు దర్శనం ఇస్తున్నాయి. హోటళ్లు, ఫుట్‌పాత్‌లపై నోరూరించే, ఘుమ ఘుమలాడే వంటకాల వెనక అనేక నాసిరకం ఆహార పదార్థాలు దాగి ఉంటున్నాయి. కనీస ప్రమాణాలు పాటించకుండా మాంసాహారాన్ని నిల్వ ఉంచుతున్నారు. వాటికే రంగులద్ది మళ్లీ మళ్లీ నూనెలో వేయించి,వేడివేడిగా పొగలు కక్కిస్తూ వడ్డిస్తున్నారు. పలు చోట్ల రోగాల బారిన పడిన జంతువుల మాంసాన్ని సైతం వినియోగించిన ఘటనలు వెలుగు చూశాయి. నాసిరకం నూనెలు, అనుమతి లేని రంగులను మితిమీరి వాడుతున్నారు. కల్తీ ఆహారం వల్ల అతిసారం నుంచి క్యాన్సర్ల వరకు దాదాపు 200 రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరి స్తున్నారు. గుండె, ఊపిరితిత్తులు, నరాలు, ఎముకలు, మూత్రపిండాలు, మెదడు, చర్మ సంబంధిత సమస్యలు వస్తాయని పేర్కొంటున్నారు. ఆహార పదార్థాల తయారీలో రుచి, రంగు కోసం హానికరమైన రసాయనాలు, రంగులను కలుపుతుండడంతో దేశంలో సుమారు 10 కోట్ల మంది వివిధ వ్యాధులతో బాధ పడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. 2030 నాటికి ఈ సంఖ్య 15 కోట్లకు చేరుతుందని అంచనా వేసింది. వంట నూనెల నియంత్రణ చట్టం-1947, నిత్యావసర సరకుల నియంత్రణ చట్టం-1955, పాల ఉత్పత్తుల నియంత్రణ చట్టం-1992 వంటివి క్షేత్ర స్థాయిలో సక్రమంగా అమలుకు నోచుకోవడంలేదు. ఆహారం కల్తీ చేయటం, నాసిరకం పదార్థాలు అమ్మటం నేరమని ఆహార భద్రతా ప్రమాణాల చట్టం-2006 చెబుతున్నది. ఆహార కల్తీ నిరోధక చట్టం-1954 కఠిన శిక్షలను నిర్దేశిరచింది. ఆహార, పానీయాలను కల్తీ చేసి అమ్మేవారికి ఆరు నెలల తప్పనిసరి జైలు శిక్షతో పాటు రూ.25 వేల జరిమానా విధించాలని పార్లమెంటరీ ప్యానెల్ సైతం ఏడాది క్రితం సిఫారసు చేసింది. అయితే హోటళ్లు, రెస్టారెంట్లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేస్తూ.. కలుషిత ఆహారాన్ని గుర్తిస్తున్నా.. వారికి శిక్షలు మాత్రం పడడం లేదు. జరిమానాలతో బయటికొచ్చి మళ్లీ అదే వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ యాక్ట్ ప్రకారం నాసిరకం ఆహారం అని తేలితే జాయింట్ కలెక్టర్ సమక్షంలో నేరస్తుడిని ప్రవేశపెట్టి జరిమానా లేదా ఆరు నెలల జైలు శిక్ష వేసే అవకాశం ఉంది. సబ్ స్టాండర్డ్ కేసుల్లో రూ.వెయ్యి నుంచి రూ.2 లక్షల వరకూ జరిమానా చెల్లించి నేరస్తులు బయట పడుతున్నారు. కల్తీ ఆహారం అని తేలితే క్రిమినల్ కేసు బుక్ చేయాలి. వారికి గరిష్టంగా రెండేళ్ల జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. ఒకవేళ కల్తీ ఆహారం తిని ఎవరైనా చనిపోయినట్లు నిరూపించగలిగితే గరిష్టంగా ఏడేళ్ల శిక్ష విధించేందుకు చట్టంలో సెక్షన్లున్నాయి. ఇన్ని శిక్షలున్నా కల్తీ నిరా ఘాటంగా జరిగిపోతూనే వుంది. కల్తీ ఆహారానికి సంబంధించి ప్రభుత్వాలు కదలాలి. నిఘా పెరగాలి. తనిఖీ నిరంతరం కొనసాగాలి. కల్తీకి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి. ప్రజలలో సైతం చైతన్యం పెరగాలి. అప్పుడే ఈ కల్తీకి కళ్లెం వేయగలం అని గుర్తించాలి. అందుకే భోజన ప్రియులు ఇవన్నీ గుర్తించి తినడం మంచిది. లేకుంటే లేని రోగాలను, క్యాన్సర్‌లను కొని తెచ్చుకోవడం జరుగుతుంది.

# డాకింగ్ ప్రక్రియ విజయవంతం : ఇస్రో

డాకింగ్ స్టంట్‌లో సక్సెస్‌తో నాలుగో స్థానంలో ఇండియా

2035లోగా స్పేస్ స్టేషన్ నిర్మించాలని ఇండియా ప్లాన్

2040 నాటికి చంద్రమండలానికి మనుషులపై పంపాలని యోచన








**ప్రజానావ, హైదరాబాద్ బ్యూరో:** ఇస్రో ప్రయోగించిన రెండు ఉపగ్రహాలు గురువారం అంతరిక్షంలో అనుసంధానం అయ్యాయి. స్పేడెక్స్ డాకింగ్ ప్రక్రియ విజయవంతమైనట్లు ఇవాళ ఇస్రో ప్రకటించింది. ఇది చరిత్రాత్మక సందర్భమని ఇస్రో తన ట్వీట్‌లో వెల్లడించింది. సుమారు 15 మీటర్ల దూరం నుంచి 3 మీటర్ల దూరం వరకు రెండు శాటిలైట్లను తీసుకువచ్చేందుకు ఇస్రో పలు ప్రయత్నాలు చేపట్టింది. రెండు సార్లు డాకింగ్ ప్రాసెస్‌ను వాయిదా కూడా వేసింది. కానీ గురువారం ఆ ప్రక్రియను విజయవంతంగా ముగించింది. డాకింగ్ స్టంట్‌లో సక్సెస్ కావడంతో.. ఆ ప్రక్రియను చేపట్టిన నాలుగవ దేశంగా ఇండియా నిలిచింది. భారత ప్రధాని మోదీ.. ఇస్రో టీమ్‌కు కంగ్రాట్స్ కూడా తెలిపారు. డిసెంబర్ 30వ తేదీన 220 కేజీల బరువున్న రెండు శాటిలైట్లను నింగిలోకి పంపింది ఇస్రో. 450 కిలోమీటర్ల దూరంలో ఉన్న కక్ష్యలోకి ఆ ఉపగ్రహాలు వెళ్లాయి. ఆ తర్వాత ఆ రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేసేందుకు ఇస్రో ప్రయత్నాలు చేపట్టింది. తొలుత జనవరి 7, ఆ తర్వాత జనవరి 9వ తేదీల్లో డాకింగ్ ప్రాసెస్‌కు ప్రయత్నించింది. కానీ రెండు ప్రయత్నాలను వాయిదా వేయాల్సి వచ్చింది. ఇంతకీ డాకింగ్ ఎలా చేస్తారో తెలుసుకుందాం. వేగంగా వెళ్తున్న రెండు స్పేస్‌క్రాఫ్ట్‌లను.. ఒకే కక్ష్యలో దగ్గరకు తీసుకువస్తారు. మాన్యువల్‌గా లేదా ఆటోమెటిక్‌గా ఆ ప్రక్రియను చేపడుతారు. ఆ తర్వాత రెండు ఉపగ్రహాలు లేదా స్పేస్‌క్రాఫ్ట్‌లు.. అంతరిక్షంలో ఒక్కటవుతాయి. ఆ అనుసంధాన ప్రక్రియను డాకింగ్ అని పిలుస్తారు. ఒకవేళ భారీ పేలోడ్లను నింగిలోకి ఒకేసారి మోసుకెళ్లలేని పక్షంలో.. వేర్వేరు పేలోడ్లతో వెళ్లిన ఉపగ్రహాలను, స్పేస్‌క్రాఫ్ట్‌లను నింగిలో డాకింగ్ చేస్తారు. 2035లోగా స్పేస్ స్టేషన్ నిర్మించాలని ఇండియా భావిస్తున్నది. 2040లోగా మనుషుల్ని చంద్రుడిపై పంపే యోచనలో కూడా ఉన్నది. అయితే ఆ లక్ష్యాలు నిజం కావాలంటే, వాటికి అనువైన వాస్తవ పరిస్థితుల్ని ఎదుర్కొనేందుకు ఇస్రో ప్రయోగాలు చేపడుతున్నది. కీలకమైన టెక్నాలజీపై దృష్టి పెట్టింది. హెవీ రాకెట్ల ద్వారా మోసుకెళ్లే పేలోడ్లను .. అనుసంధానం చేయాలంటే డాకింగ్ ప్రక్రియ కీలకమైంది. అయితే ఆ సామర్థ్యాన్ని పెంచుకునేందుకు ఇస్రో ఈ ప్రయోగం చేపట్టినట్లు తెలుస్తోంది. చంద్రయాన్4 ప్రాజెక్టులో భాగంగా చంద్రుడి మీద నుంచి శ్యాంపిళ్లను తెచ్చేందుకు ఇస్రో ప్లాన్ చేసింది. అయితే దానికి కూడా డాకింగ్ సామర్థ్యం అవసరం ఉంటుంది. శాటిలైట్లు అనుసంధానం అయిన తర్వాత ఒక్కటి అవుతాయి. వాటి మధ్య ఎలక్ట్రికల్ పవర్ షేర్ అవుతుంది. ఆ తర్వాత ఇస్రో శాస్త్రవేత్తలు రెండు శాటిలైట్లకు కమాండ్లు పంపిస్తారు. ఒకవేళ కమాండ్లు సక్సెస్ అయితే, ఆ తర్వాత స్పేస్‌క్రాఫ్ట్ అన్‌డాక్ అవుతుంది. రెండేళ్ల పాటు అంతరిక్ష పరిశోధనలు జరుగుతాయి. సాధారణంగా అంతర్జాతీయ స్పేస్ స్టేషన్‌కు రెగ్యులర్‌గా డాకింగ్ ఉంటుంది. ఆస్ట్రోనాట్లు వచ్చి వెళుతున్న ప్రతిసారి.. స్పేస్ స్టేషన్‌తో స్పేస్‌క్రాఫ్ట్ అనుసంధానం జరుగుతూనే ఉంటుంది. డాకింగ్ టెక్నాలజీలో భారత్ తన సామర్థ్యాన్ని పెంచుకుంటే, భవిష్యత్తు ప్రయోగాలు మరింత సులువు కానున్నాయి. 1966లో అమెరికా తొలిసారి జెమిని8 స్పేస్‌క్రాఫ్ట్‌ను.. ఎజెనా స్పేస్‌క్రాఫ్ట్‌తో డాకింగ్ చేసింది. 1967లో కాస్మోస్ 186, కాస్మోస్ 188 స్పేస్‌క్రాఫ్ట్‌లను ఆటోమెటిక్ డాకింగ్ చేసింది. 2011లో టియాంగ్‌గాంగ్ స్పేస్ ల్యాబ్‌తో షెన్‌జౌ8 స్పేస్‌క్రాఫ్ట్‌ను చైనా విజయవంతంగా డాకింగ్ చేసింది.

# ప్రయాగ్‌రాజ్.. ఆధ్యాత్మిక శోభ

మహాకుంభమేళాలలో భారీగా తరలివస్తున్న భక్తులు

భక్తులకు ఇబ్బందులు రాకుండా ప్రభుత్వం ఏర్పాట్లు



**ప్రయాగ్‌రాజ్:** భారీగా తరలివస్తున్న భక్తులతో త్రివేణి సంగమంలో ఆధ్యాత్మిక శోభ కొనసాగుతోంది. భక్తుల భజనలు, హర్‌హర్ మహాదేవ్ నామస్మరణతో ప్రయాగ్‌రాజ్ మార్మోగుతోంది. మహాకుంభమేళాను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యూపీ ప్రభుత్వం.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భారీ ఏర్పాట్లు చేసింది. ఈ సారి మహా కుంభమేళాకు 40కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తోంది.ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా మూడో రోజుకు చేరుకుంది. ఈ మహాకుంభమేళాకు తెల్లవారుజామునుంచే భక్తులు పోటెత్తుతున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ భక్త జనసంద్రాన్ని తలపిస్తోంది. మహాకుంభమేళాకు నాలుగోరోజు కూడా భక్తులు లక్షలాదిగా తరలివస్తున్నారు. త్రివేణి సంగమంలో భక్తుల పుణ్యస్నానాలు కొనసాగుతున్నాయి. నదీమతల్లికి హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకుంటున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద మతపరమైన ఆధ్యాత్మిక పండుగ మహా కుంభ్ ఈసారి సంగం నగరం ప్రయాగ్‌రాజ్‌లో ఘనంగా నిర్వహిస్తున్నారు. లక్షలాది సంవత్సరాల క్రితం కుంభం నుండి జారిన అమృతాన్ని వెతుక్కుంటూ గంగా-యమునా, అదృశ్య సరస్వతి ఒడ్డుకు భక్తులు గుంపులు గుంపులుగా పెద్ద ఎత్తున తరలి వస్తారు. మకర సంక్రాంతి రోజున అంటే మంగళవారం నాడు 3.5 కోట్ల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సంఖ్య నిజంగా ఆశ్చర్యం కలిగిస్తుంది. ఎందుకంటే ప్రపంచంలోని 234 దేశాల్లో కేవలం 45 దేశాల్లో మాత్రమే 3.4 కోట్లకు పైగా జనాభా ఉంది. అంటే 189 దేశాల జనాభా కంటే పెద్ద జనసమూహం ఒకేసారి సామూహిక స్నానానికి సంగం నగరికి చేరుకుంది. ఇది దేవుని పట్ల ప్రజలకు ఉన్న నిజమైన విశ్వాసాన్ని తెలియజేస్తుంది. మకర సంక్రాంతి రోజున, భక్తులు గంగలో స్నానమాచరించిన వెంటనే, కుంభం నుండి అమృతం చిందినట్లు త్రివేణి సంగమం చుక్కలు చిమ్మడం ప్రారంభించాయి. వివిధ అఘోరాలకు చెందిన సాధువులు మంగళవారం మహాకుంభంలో మొదటి 'అమృత స్నాన్' తీసుకున్నారు. ఈ సందర్భంగా త్రివేణి సంగమం వద్ద జనం భారీగా తరలివచ్చారు. మహా కుంభ్‌లోని చాలా అఘోరాలకు బూడిద ధరించిన నాగ సాధువులు నాయకత్వం వహించారు. వారు తమ క్రమశిక్షణ, సాంప్రదాయ ఆయుధాలపై పట్టుతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. నైపుణ్యంతో ఈటెలు, కత్తులు పట్టుకోవడం నుండి ఉద్వేగభరితంగా డ్రమ్ములు వాయించడం వరకు, వారి ప్రదర్శనలు పురాతన సంప్రదాయాల ఉత్సాహభరితమైన వేడుక అని అధికారిక ప్రకటన తెలిపింది. మహాకుంభ్‌లో పురుష నాగ సాధువులే కాకుండా, పెద్ద సంఖ్యలో మహిళా నాగ సన్యాసులు కూడా అమృత స్నానం అచరించారు. మహా కుంభం మొదటి ప్రధాన స్నానం సోమవారం 'పౌష్ పూర్ణిమ' సందర్భంగా జరిగింది. అయితే అఘోరాలు, హిందూ మఠాల సభ్యులు మకర సంక్రాంతి రోజున వారి మొదటి స్నానం చేశారు. శ్రీ పంచాయతీ అఘోరా మహానిర్వాణి, శ్రీ శంభు పంచాయతీ అటల్ అఘోరా మొదట 'అమృత స్నాన్' తీసుకున్నారు. మహాకుంభ్‌లో వేలాది మంది అఘోరాలు పాల్గొంటున్నారు. అమృత స్నాన్ సందర్భంగా హెలికాప్టర్ నుంచి భక్తులపై గులాబీ రేకుల వర్షం కురిపించారు. ప్రయాగ్‌రాజ్‌లో ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి పూర్ణ కుంభం నిర్వహిస్తారు. అయితే 12 పూర్ణ కుంభాల తర్వాత 144 సంవత్సరాలకు ఒకసారి మహాకుంభం జరుగుతుందని మహానిర్వాణి అఖారాకు చెందిన మహామండలేశ్వర చేతన్‌గిరి మహారాజ్ అన్నారు. ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొనడం భక్తులకు అరుదైన వరం. 68 మంది మహామండలేశ్వరులు, మహానిర్వాణి అఘోరాకు చెందిన వేలాది మంది సాధువులు అమృత స్నానంలో పాల్గొన్నారు. 35 మంది మహామండలేశ్వరులు, నిరంజని అఘోరాకు చెందిన వేలాది మంది నాగ సాధువులు అమృత స్నాన్‌లో పాల్గొన్నారు. ఇది కాకుండా, జునా అఘోరా, ఆవాహన్ అఘోరా, పంచాగ్ని అఘోరాకు చెందిన వేలాది మంది సాధువులు కూడా అమృత్‌లో స్నానం చేశారు. ఆచార్య మహామండలేశ్వర్ స్వామి అవధేశానంద గిరి నేతృత్వంలోని కిన్నార్ అఘోరా సభ్యులు కూడా జునా అఘోరాతో పాటు పవిత్ర స్నానమాచరించారు. పెద్ద రథంలో ఘాట్ వద్దకు చేరుకున్న నాగ సాధువుల బృందం అనుసరించింది. నాగ సాధువులు ఈటెలు, త్రిశూలాలను ధరించి, వారి శరీరాలపై బూడిద పూసుకుని, కొన్ని గుర్రాలతో ఊరేగింపుగా రాజ స్నానానికి బయలుదేరారు.

# నటుడి సైఫ్ అలీ ఖాన్‌పై దాడి

- కత్తితో పొడిచిన దుండగుడు
- అనుమానాస్పద వ్యక్తిని అడ్డుకున్న సైఫ్
- తప్పించుకునే ప్రయత్నంలో కత్తితో దాడి
- హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు

**ముంబై:** బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై జరిగిన దాడి సంచలనంగా మారింది. గురువారం తెల్లవారుజామున ముంబైలోని తన ఇంటి వద్ద ఓ ఆగంతకుడు కత్తితో దాడి చేయడంతో అతడు తీవ్రంగా గాయపడ్డారని అధికారులు తెలిపారు. సైఫ్ అలీఖాన్ ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సైఫ్ అలీ ఖాన్ ముంబైలోని తన ఇంట్లో 11వ అంతస్తులో నిద్రిస్తుండగా అనుమానాస్పద శబ్దాలు రావడంతో అతనికి మేలుకువ వచ్చింది. ఓ వ్యక్తి ఇంట్లో దొంగతనానికి యత్నించగా సైఫ్ అతడిని పట్టుకో బోయాడు.. అయితే, ఆ దుండగుడు సైఫ్ నుండి తప్పించుకోవడానికి ప్రయత్నించాడు. ఈ ఘటనలో ఇద్దరి మధ్య తోపులాట జరిగింది. ఈ ఘటన గురువారం తెల్లవారుజామున 2.30 గంటల ప్రాంతంలో జరిగింది. సైఫ్ నుండి తప్పించుకునేందుకు ఆ ఆగంతకుడు సైఫ్‌పై ఆరుసార్లు కత్తితో పొడిచి అక్కడి నుంచి పారిపోయాడు. ఈ దాడిలో సైఫ్ తీవ్రంగా గాయపడ్డారు. అతడి కేకలు విన్న కుటుంబ సభ్యులు వెంటనే అప్రమత్తమై హుటాహుటినా అతడిని ఆసుపత్రికి తరలించారు. ఘటనపై బాంద్రా పోలీసులకు తెల్లవారుజామున 3 గంటలకు ఫిర్యాదు చేశారు. సైఫ్ అలీఖాన్‌ను బాంద్రా ఇంటి వద్ద గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో పొడిచారని, తెల్లవారుజామున 3.30 గంటలకు ఆయనను ఆసుపత్రికి తీసుకువచ్చారని లీలావతి హాస్పిటల్ సిఓఓ డాక్టర్ నీరాజ్ తెలిపారు. సైఫ్ అలీఖాన్ ఆరు కత్తిపోట్లతో గాయపడ్డారని..వాటిలో ఒకటి వెన్నెముకకు ప్రమాదకరంగా ఉందని తెలిపారు. వైద్యుల బృందం సైఫ్‌కు 2.5 గంటల పాటు న్యూరో సర్జరీ చేసింది. సైఫ్ ప్రస్తుతం ప్రాణాపాయం నుంచి బయటపడ్డారని ఆసుపత్రి ధృవీకరించింది. నటుడు ప్రస్తుతం కోలుకుంటున్నారని, వైద్యులు అతని పురోగతిని పర్యవేక్షిస్తున్నారని సైఫ్ అలీ ఖాన్ బృందం ప్రకటన చేసింది. బాంద్రా పోలీస్ స్టేషన్‌లో ఆగంతకుడిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దాడి జరిగిన సమయంలో కొందరు నటుడి కుటుంబ సభ్యులు కూడా ఇంట్లో ఉన్నారని పోలీసు అధికారి తెలిపారు. సైఫ్ అలీఖాన్ ఇంట్లో పనిచేస్తున్న ముగ్గురు అటెండర్లను పోలీసులు ప్రశ్నిస్తున్నారు. ముంబై క్రైమ్ బ్రాంచ్‌కు కేసు దర్యాప్తు బాధ్యతలు అప్పగించారు. నిందితుడి కోసం క్రైమ్ బ్రాంచ్ 7 బృందాలను ఏర్పాటు చేసింది. ముంబైలోని వివిధ ప్రాంతాలకు మూడు బృందాలు బయలుదేరాయి. నిందితుడి కోసం ముంబై నుంచి ఓ బృందం వెతుకుతుంది. గురువారం ఉదయం బాంద్రా (పశ్చిమ)లోని సైఫ్ ఇంటి బయట స్నిఫర్ డాగ్స్ కనిపించాయి. ముంబై పోలీసులు ప్రస్తుతం ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. సైఫ్ అలీఖాన్ బృందం ఓ ప్రకటనలో 'మిస్టర్ సైఫ్ అలీఖాన్ నివాసంలో ఓ దుండగుడు చోరీకి ప్రయత్నించాడు. ఈ ఘటనలో సైఫ్ తీవ్రంగా గాయపడ్డారు.మీడియా, అభిమానులు సమయమనం పాటించాలి' అని కరీనా కపూర్ తెలిపారు. మిగిలిన కుటుంబ సభ్యులు క్షేమంగా ఉన్నారని కరీనా కపూర్ బృందం ధృవీకరించింది. పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నారని, ఆయన అభిమానుల ప్రార్థనలు ఫలించాయని, ఆపరేషన్ చేసిన వైద్య బృందానికి ధన్యవాదాలని తెలిపారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

శుక్రవారం
17 జనవరి 2025



# స్వగ్రామాన్ని అభివృద్ధి చేస్తా



- ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్
- రూ. 2 కోట్లతో అభివృద్ధి పనులకు భూమి పూజ
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరు

**ప్రజానావ, రుద్రంగి:** తనకు జన్మనిచ్చిన స్వగ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తెలిపారు. రుద్రంగి మండల కేంద్రంతోపాటు ఉమ్మడి మానాల పరిధిలో రూ.2 కోట్ల 03 లక్షలతో నూతన సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ ల నిర్మాణానికి గురువారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, రాష్ట్ర కో ఆపరేటివ్ ఛైర్మెన్ మానాల మోహన్ రెడ్డి తో కలసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. ప్రజల ఆశీర్వాదం, ప్రోత్సాహం వల్ల రుద్రంగి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని వివరించారు. రుద్రంగిని ఆదర్శంగా నిలిపేందుకు కలెక్టర్ సహకారాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. నూతన కార్డులు, ఇందిరమ్మఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నవరి 26 నుండి మంజూరు చేయబోతున్నామని వెల్లడించారు. మిడ్ మానేరు ముంపు గ్రామాల ప్రజలకు 238 కోట్లతో 4696 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసా రైతులకు ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. రుద్రంగి లో మెయిన్ రోడ్డు లో సైడ్ డ్రైన్ ను 1 కోటి 27 లక్షలతో నిర్మాణం చేసుకున్నామని, మన గ్రామంలో రోడ్డు ఎత్తుగా ఉంటే వాటికి అనుసంధానంగా 12 ప్రాంతంలో మైన్ రోడ్డుకు కలుపుకునామాని పేర్కొన్నారు. 6 నెలల్లో రుద్రంగి ఆసుపత్రి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని విప్ తెలిపారు.

### అర్హులకు ప్రభుత్వ పథకాలు: కలెక్టర్

అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు పట్టిష్ట కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. రైతు భరోసా కు సంబంధించి అధికారులు వ్యవసాయ యోగ్యమైన భూమో కాదా అని మాత్రమే పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. జనవరి 16 నుంచి జనవరి 20 వరకు క్షేత్రస్థాయి పరిశీలన చేసి జనవరి 21 నుంచి జనవరి 24 వరకు గ్రామసభలు నిర్వహించి ప్రభుత్వం చేపడుతున్న 4 కార్యక్రమాల మార్గదర్శకాలు, ఉద్దేశం ప్రజలకు వివరిస్తూ పథకాల అర్హుల జాబితాను ప్రజలందరికీ తెలిసేలా ప్రదర్శించాలని, ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలను పరిష్కరించిన తర్వాత తుది జాబితా తయారు చేసే జనవరి 26 నుంచి 4 పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలోమార్కెట్ కమిటి ఛైర్మన్ చెలకల తిరుపతి,ఈఈ సుదర్శన్ రెడ్డి, డి ఆర్ డి వో శేషాద్రి, డి ఈ పవన కుమారి, ఎంపీడీవో నటరాజ్, ఎమ్మార్వో శ్రీలత, ఏ ఈ మనోహర్ తదితరాలు పాల్గొన్నారు.





## డీఎస్ఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన విప్ ఆది

**ప్రజానావా, కోనరావుపేట:** డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్ 2025 నూతన క్యాలెండర్ ను ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ డీఎస్ఎఫ్ స్థాపించినప్పటి నుంచి ఇప్పటివరకు పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అభినందనీయమన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తు కోసం వారి సమస్యల పరిష్కరణ కోసం సంక్షేమం కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎర్రవెల్లి జగన్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య,మాజీ సర్పంచ్ కచ్చకాయల బాల్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ ఎరవెల్లి రాజయ్య, కాంగ్రెస్ యువ నాయకులు అవురం సురేష్, ఎరవెల్లి విజయ్ కుమార్, డీఎస్ఎఫ్ ఉస్మానియా యూనివర్సిటీ ఇంచార్జ్ మాసం శ్యామ్, శతవాహన యూనివర్సిటీ ఇంచార్జ్ రాకేష్, టేకుమల్ల ప్రదీప్ కుమార్,నాగునూరి హరీష్ కుమార్, మహ్మద్ సోహెల్ శివ కుమార్, అరవింద్, వంశీ, నీతిన్, సాయి కిరణ్, మాసం సల్మాన్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి

### పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు

### నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం



**ప్రజానావ, పెద్దపల్లి:** పెద్దపల్లి మండలం దేవునిపల్లి లక్ష్మీ నరసింహస్వామి ఆలయ నూతన కమిటీ పాలకవర్గ ఛైర్మన్ గా బొడ్డుపల్లి సదయ్య ఎన్నికయ్యారు. ధర్మకర్తలు శ్రీపతి సుమన్,ఆడెపు సౌందర్య, ఇట్యాల సతీష్,తాల్లపల్లి రాజమౌళి,గాజుల సురేష్, ముడుసు శ్రీనివాస్,ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఆలయ పూజారి లక్ష్మీ నరసింహచార్యులను దేవాదాయ ఇన్స్పెక్టర్ సుజాత,కార్యనిర్వాహక అధికారి ముద్దసాని శంకర్ గురువారం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు పాలకమండలి సభ్యులను ఘనంగా సన్మానించి అభినందించారు.అంతకు ముందు ఎమ్మెల్యేకు ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఆలయంలో ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ,పెద్దపల్లి మండలం దేవునిపల్లి లక్ష్మి నరసింహస్వామీ ఆలయ అభివృద్ధికి 10 లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తానని చెప్పారు. ఆలయ ఆవరణలో పెండింగ్లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేసేల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతలను ఎమ్మెల్యే విజయరమణ రావు అభినందించారు. అందుగులపల్లి నుండి దేవునిపల్లి వరకు నిర్మిస్తున్న తారు రోడ్డు అర్ధాంతరంగా ఆగిన విషయాన్ని గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా త్వరలోనే రోడ్డు పనులు పూర్తయ్యేలా చర్యలు చేపడతానని హామీ ఇచ్చారు. అనంతరం ఆలయ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేసిన ఈఓ శంకర్ ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి బండారి రాంమూర్తి, అప్పన్నపేట సింగిల్ విండో ఛైర్మన్ చింతపండు సంపత్, బొక్కల సంతోష్,కౌన్సిలర్ నూగిల్ల మల్లయ్య,కాంగ్రెస్ నాయకులు ఎడెల్లి శంకర్, బొంకూరి అవినాష్,ఆరె సంతోష్, కలబోయిన మహేందర్,గుర్రాల రాజు, చీకటి లక్ష్మీనారాయణ, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కడిగిన ముత్యం మేడిపల్లి సత్యం


### సుంకె రవి శంకర్‌కు మతి భ్రమించింది

### కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్




**ప్రజా నావ, కరీంనగర్:** కడిగిన ముత్యం మేడిపల్లి సత్యం అని జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ పేర్కొన్నారు. చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్.. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంపై చేసిన వ్యాఖ్యలను గురువార కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖండించారు. గడిచిన ఏడాది కాలంలోనే చొప్పదండి అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మేడిపల్లి సత్యం ను చూసి ఊర్వలేక సుంకర రవిశంకర్ ఆరోపణలు చేస్తున్నాడు... గతంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లకి వైస్ చైర్మన్ లకి ఎంపీటీసీ జడ్పిటిసి టికెట్ లకి డబ్బులు వసూలు చేసిన సుంకే రవిశంకర్, తనకు తాను పతివ్రత లాగా మాట్లాడుతున్నాడు.. ప్రతి పనికి కమిషన్ వసూలు చేయడం కోసం సొంత ఇంట్లోనే పై మకాం పెట్టిన మాట నిజం కాదా...ఇప్పటికే నియోజకవర్గ అభివృద్ధి కోసం దాదాపుగా 900 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తూ అందులో భాగంగా కొత్తపెల్లి నుండి గంగాధర వారకు డబుల్ రోడ్డు నిర్మాణానికి 36 కోట్లు, ఆర్నకొండ నుండి గోపాలరావుపేట మీదుగా మల్యాల వరకు డబ్బులు రోడ్డు నిర్మాణానికి, గతంలో రవిశంకర్ వదిలేసిన రామడుగు బ్రిడ్జి రాత్రికి రాత్రి రైతులతో మాట్లాడి భూ పరిహారం ఇప్పించి 46 గ్రామాలకు సంబంధించిన రోడ్డు నిర్మాణానికి పునాదులు వేసింది మేడిపల్లి సత్యం కాగా, అదేవిధంగా కొండగట్టులో 100 గదుల ధర్మ సత్రం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం తో మాట్లాడి కొండగట్టు అభివృద్ధి చేస్తా ఉంటే రవిశంకర్ కళ్ళు మూసుకుపోయాయని ప్రశ్నించారు.

## మహిళా కాంగ్రెస్‌జిల్లా అధ్యక్షురాలిగా కర్ర సత్యప్రసన్న రెడ్డి కొనసాగింపు



**ప్రజానావ, కరీంనగర్:** హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో ఆల్ ఇండియా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కా లంబా ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావు రెండవ సారి కర్ర సత్యప్రసన్న రెడ్డిని కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా నియమించి నియామకపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా జిల్లా నాయకులు పాల్గొన్నారు. సత్యప్రసన్న మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ కి, మానకొండూరు ఎమ్మెల్యే,కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ కి మరియు కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను అదేవిధంగా మహిళా కాంగ్రెస్ బలోపేతానికి ఇంకా కృషి చేస్తానని తెలిపారు.

## బాలాజీకి బీజేపీ నాయకుల సన్మానం



**ప్రజానావ, కోనరావుపేట:** బీజేపీ కోనరావుపేట మండల శాఖ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మిర్యాలకర్ బాలాజీని వట్టిమల్ల గ్రామ బీజేపీ నాయకులు సన్మానించారు. గ్రామంలో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంటుకు మిర్యాలకార్ బాలాజీని ఆహ్వానించి బావుసాయిపేట, చందుర్తి, గ్రామాల మధ్య జరుగుతున్న క్రీడల్లో టాస్ వేసి క్రీడలు ప్రారంభించారు. యువత క్రీడల్లో రాణించాలని, విద్యతో పాటు రాజకీయాల్లోకి రావాలని, ఫోన్‌లో, ఆన్‌లైన్ బెట్టింగులు, గంజాయి, డ్రగ్స్‌కు అలవాటు కావద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు భైరగోని సురేష్, బూతు అధ్యక్షులు జెట్టి విజేయ్, ఎడ్ల సుధాకర్, దర్శనల శ్రీనివాస్, గుండ శ్రీకాంత్, జట్టి హనుమాన్లు, వేణు, గ్యార శేఖర్,దదే జలపతి, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసాపై సర్వే



**ప్రజానావ, గన్నేరువరం:** మండలంలోని గునుకుల కొండాపూర్, మాదాపూర్, కాసింపేట్, గన్నేరువరం గ్రామాల్లో రైతు భరోసా సర్వే కార్యక్రమాన్ని అధికారులు గురువారం ప్రారంభించారు. రైతు భరోసా స్కీం లో భాగంగా సాగుకు యోగ్యం కానీ భూములు, ఇల్లు, కాలనీలుగా మారినా భూములు, రోడ్లు, రియల్ ఎస్టేట్ లేఅవుట్, పరిశ్రమలకు,గోదాములకు,మైనింగ్ కి వినియోగిస్తున్న భూములు, ప్రభుత్వం సేకరించిన అన్ని రకాల భూములు. రాళ్లు రప్పలు గుట్టలతో నిండి సాగుకు అనువుగా లేని భూములు సర్వే చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 16వ తేదీ నుండి 20 తేది వరకు సాగుకు యోగ్యం కానీ భూములను సర్వే చేసి, 21,22 తేదీలలో సర్వే నంబర్లను ఫైనల్ చేసి గ్రామసభల్లో వెల్లడించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దర్ నరేందర్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శ్రీనివాస్ , మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి ,ఏఈఓ ప్రశాంత్, సాయి కుమార్, అనూష, కీర్తి కుమారి, ఆర్ ఐ లు రజనీకాంత్ రెడ్డి, రాఘవేందర్, ఎంపీ ఎస్ఓ సాగర్, జూనియర్ అసిస్టెంట్ స్వప్న పాల్గొన్నారు.

## మున్నూరు కాపు యువజన సంఘం ఎన్నిక



**ప్రజానావ, గన్నేరువరం:** మున్నూరు కాపు యువజన సంఘం కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు గన్నేరువరం మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు బొడ్డు సునీల్ తెలిపారు. అధ్యక్షుడుగా మంగరాపు అరుణ్ సాయి. ప్రధాన కార్యదర్శ మంగరాపు సాయి కుమార్, ఉపాధ్యక్షులుగా పుల్లెల వెంకటేష్, బొడ్డు మహేష్, కోశాధికారిగా బొమ్మ శ్రీనివాస్ కార్యదర్శిగా కొలుపుల అనిల్, సహాయ కార్యదర్శులుగా దొగ్గలి రాజు, పుల్లెల సాయి, కార్యవర్గ సభ్యులుగా పుల్లెల ఈశ్వర్, బొడ్డు రాకేష్, మంగరాపు శ్రీమాన్ సాయి, కొలుపుల వెంకటేష్, బొడ్డు హరి కృష్ణ, మంగరాపు వెంకటేష్, కొట్టే శ్రావణ్ కుమార్, సలహాదారులుగా పేరుక సత్యనారాయణ, దాసరి వినోద్, కయ్యం మహేష్ లు ఎన్నికయ్యారు. మున్నూరు కాపు సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు బాలయ్య, దొగ్గలి ప్రదీప్, కొలుపుల వేణు, మున్నూరు కాపు యువజన సంఘం సభ్యులందరూ పాల్గొన్నారు ఎన్నికైన సభ్యులు సంగంబలోపితానికి కృషి చేస్తామని తెలిపారు.

## బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్ దుర్మార్గం

### మండలి ప్రతిపక్ష నేత మధుసుదనాచారి

**ప్రజానావ, హైదరాబాద్:** బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్ దుర్మార్గమని మండలి ప్రతిపక్ష నేత మధుసుదనాచారి అన్నారు. ఈడీ విచారణకు హాజరైన కేటీఆర్‌కు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన బీఆర్ఎస్ నాయకుల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని కేసులు పెట్టినా న్యాయం, ధర్మం బీఆర్ఎస్ పక్షాన ఉందని పేర్కొన్నారు. తప్పుడు కేసులతో బీఆర్ఎస్ పోరాటాన్ని ఆపలేరన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ శ్రేణులపై పోలీసుల జులుంపై బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్ కుమార్, ప్లలె రవికుమార్ మండిపడ్డారు. ఈడీ విచారణకు హాజరైన కేటీఆర్‌కు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన మాపై పోలీసులు ప్రవర్తించిన తీరు సరిగా లేదన్నారు. శాంతియుతంగా నిరసనలు తెలుపుతుంటే అక్రమ అరెస్టులు ఏంటని ప్రశ్నించారు. పోలీసులు తమ తీరు మార్చుకోవాలని హితవు పలికారు. అలాగే బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈడీ కార్యాలయం వద్ద మీడియాతో మాట్లాడుతుండగా అదుపులోకి తీసుకున్నారు. ఈడీ కార్యాలయం వద్ద అరెస్టు చేసిన పలువురు బీఆర్ఎస్ నేతలను కంచన్ బాగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వారిలో పల్లెరవికుమార్ గౌడ్, క్రిశాంక్, సుమిత్రానంద్, పావని గౌడ్, కీర్తిలత గౌడ్, తదితరులు ఉన్నారు.

# నెలాఖరులోగా నాలుగు పథకాలకు శ్రీకారం

## మానకొండూరు ఎమ్మెల్యే



**ప్రజానావ, మానకొండూరు:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాల్లో మరో నాలుగు కొత్త పథకాలను ఈనెలాఖరులోగా అమలు చేసేందుకు రాష్ట్రప్రభుత్వం శ్రీకారం చుట్టనున్నదని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. గురువారం ఇల్లంతకుంట మండలం జంగారెడ్డిపల్లె గ్రామంలోని శ్రీరామలింగేశ్వరస్వామి జాతరలో భాగంగా నిర్వహించిన రథోత్సవంలో ఆయన పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ధర్మకర్తలు ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలతోపాటు స్వామివారి చిత్రపటాన్ని అందించి ఆశీర్వదించారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాలుగు అత్యంత ప్రతిష్టాత్మకమైన పథకాల అమలుకు పూనుకున్నదని, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల పథకాలను గణతంత్ర దినోత్సవం నుంచి అమలుకు శ్రీకారం చుట్టనున్నదన్నారు. రైతు భరోసాను ఎకరానికి రూ. 12 వేలకు పెంచటంతో పాటు, భూమి లేని నిరుపేద కూలీ కుటుంబాలకు రూ. 12 వేల నగదు సాయం అందించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేస్తామన్నారు. చాలా ఏళ్లుగా ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డులతో పాటు గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు,మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య-మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు పసుల వెంకటి, అంతగిరి వినయ్ కుమార్,కరుణాకర్ రెడ్డి, బాల్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, నరేందర్ రెడ్డి, కె.మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి పథకాన్ని వినియోగించుకోవాలి

## మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**ప్రజానావ, మానకొండూరు:** ప్రభుత్వం పేద,మధ్యతరగతి కుటుంబాల కోసం ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి పథకాన్ని అర్హులైన వారు వినియోగించుకొని లబ్ధిపొందాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. గురువారం శంకరపట్నం మండల కేంద్రంలోని రైతు వేదికలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మాయిలకు పెళ్లిళ్లు చేయడం భారంగా పరిణమించిన ఈ రోజుల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి కింద ఇచ్చే ఆర్థిక సహాయం వారికి ఊరటనిస్తుందన్నారు. కళ్యాణ లక్ష్మి కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ఆర్థిక సహాయం త్వరగా అందించేందుకు తనవంతు కృషి చేస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. ప్రస్తుతం 19 మందికి కళ్యాణలక్ష్మి చెక్కులు మంజూరు కాగా, వాటిని ఇప్పుడు పంపిణీ చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ బత్తుల భాస్కర్, శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగాని బస్వయ్య గౌడ్ , హుజురాబాద్ ఏఎంసి వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, మత్స్య గిరీంద్రస్వామి ఆలయ చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి,పార్టీ ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి, కేశవపట్నం గ్రామ శాఖ అధ్యక్షుడు మొలంగూరి సదానందం, పార్టీ నాయకులు బొజ్జ చంద్రమౌళి, ఎండి షారుక్, హసాముద్దీన్, బండారి తిరుపతి, ఎంపిటిసి ఏ. అనిల్ కుమార్,బాడిశం శ్రీనివాస్, గుర్రం శ్రీనివాస్, గుర్రం బుచ్చయ్య, నాయిని రమేష్, గొట్టే మధు,ఆరిఫ్, సయ్యద్ ఆవిద్ తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహిస్తా

## ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**ప్రజానావ, మానకొండూరు:** గ్రామీణ క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహిస్తానని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వెల్లడించారు. గురువారం మండలంలోని కేశవపట్నం ప్రభుత్వ హైస్కూల్ లో మాజీ ఎంపీటీసీ బొంగోని తిరుపతి గౌడ్ తండ్రి స్మారకార్థం నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో ఫైనల్ మ్యాచ్ క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకుని టాస్ వేశారు. అనంతరం బ్యాటింగ్ చేస్తూ బౌలర్ వేసిన బంతిని బౌండరీ దాటించి ఉల్లాసపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ క్రీడల పట్ల ప్రాముఖ్యత పెరిగిందని, అందుకే విద్యార్థులే కాకుండా యువతీయువకులు తమకు ఆసక్తిగల క్రీడల్లో రాణిస్తున్నారన్నారు. మట్టిలో మాణిక్యాల్లా మన గ్రామీణ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బసవయ్య, టోర్నమెంట్ నిర్వాహకులు బొంగోని తిరుపతిగౌడ్, శ్రావణ్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి, హుజురాబాద్ ఏఎంసి వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, మచ్చ గిరింద్ర స్వామి ఆలయ చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి, కేశవపట్నం గ్రామ శాఖ అధ్యక్షుడు మొలంగూరి సదానందం, పార్టీ నాయకులు బొజ్జ చంద్రమౌళి, ఎండి షారుక్, హసాముద్దీన్, బండారి తిరుపతి, ఎంపిటిసి ఏ. అనిల్ కుమార్, , బాడిశం శ్రీనివాస్, గుర్రం శ్రీనివాస్, గుర్రం బుచ్చయ్య, నాయిని రమేష్, గొట్టే మధు,ఆరిఫ్, సయ్యద్ ఆవిద్ తదితరులు పాల్గొన్నారు.




# వినూత్న ప్రయోగం

## బైక్ సహాయంతో పిండి గిర్ని తయారు

**ప్రజానావ, ఆసిఫాబాద్ టౌన్ :** ప్రయోగాలకు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తున్నాడు ఆ యువకుడు. ప్రతి ఏడాది సంక్రాంతి పండుగకి ఏదో ఒక ప్రయోగం చేసి ఆశ్చర్యపరుస్తున్నాడు ఆసిఫాబాద్ పట్టణ కేంద్రంలోని బజార్ వాడికి చెందిన సయ్యద్ మాజిద్ అలీ అనే యువకుడు. ప్రతి ఏడాది ఏదో ఒక వినూత్న ప్రయోగాలు చేస్తూ మొబైల్ పిండి గిర్నీలను తయారు చేస్తున్నాడు. గత సంవత్సరం సంక్రాంతి పండుగకు ట్రాక్టర్ ఇంజిన్ సహాయంతో పిండి గిర్నీ తయారు చేసి ఔరా! అనిపించాడు. ఈ సంవత్సరం బైక్ సహాయంతో మరో పిండి గిర్నీ తయారు చేసి అందరి మన్ననలు పొందుతున్నాడు.

# ఆడే గజేందర్ ఔదార్యం

## సొంత ఖర్చులతో రిమ్స్‌కు కిడ్నీ బాధితుల తరలింపు

**ప్రజానావ, నేరడిగొండ :** మండలంలోని గుత్పాల గ్రామంలో పలువురు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ సొంత ఖర్చులతో ఖర్చులతో మెరుగైన వైద్యం కోసం ఆదిలాబాద్‌లోని రిమ్స్‌దవాఖానకు తరలించారు. రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, డీఎంహెచ్‌వో నరేందర్ రాథోడ్, సంబంధిత వైద్యులతో మాట్లాడి బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. బాధితులకు అవసరానికి తగిన ఏర్పాట్లు కూడా చేశారు. బాధితులకు సహాయ సహకారాలు అందించిన ఆడే గజేందర్ అన్న సైన్యం సభ్యులను పలువురు అభినందించారు.



# అర్హత లేకుండా క్లీనిక్‌లను నిర్వహిస్తే కఠినచర్యలు

- జిల్లా వైద్యాధికారిణి రజిత
- పట్టణంతో పాటు గ్రామాల క్లినిక్‌లలో సోదాలు
- వేములవాడలో పట్టణంలో మూడింటిని సీజ్ చేసిన అధికారులు

**ప్రజానావ, వేములవాడ:** వేములవాడ పట్టణంతో పాటు రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా క్లినిక్‌లను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యం చేస్తున్నారన్న కారణంతో జిల్లా వైద్యాధికారిణి రజిత ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది గురువారం తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని గాంధీనగర్‌లోని శ్రీలక్ష్మి ప్రసన్న ల్యాబ్ అండ్ క్లీనిక్, మహేశ్ క్లినిక్, రవీందర్ క్లినిక్, వట్టెంల గ్రామంలోని ఓ క్లీనిక్‌తో పాటు పలు గ్రామాల్లో సోదాలు నిర్వహించారు. పట్టణంలోని గాంధీ నగర్‌లో నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న మూడు




క్లినిక్‌లను ఎమ్మార్వో మహేశ్‌తో పాటు స్థానిక పోలీసుల సహాయంతో అధికారులు సీజ్ చేశారు. బుధవారం నాంపల్లి గ్రామంలోనూ నిబంధనలకు విరుద్ధంగా క్లినిక్ ఏర్పాటు చేశారన్న కారణంతో సీజ్ చేసిన విషయం తెలిసిందే. అలాగే జిల్లా వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఆర్‌ఎంపీ క్లినిక్‌లను అధికారులు తనిఖీ చేశారు. ఆర్‌ఎంపీలు అర్హత లేకుండా క్లినిక్‌లను నిర్వహించడంతో ప్రజలకు సరైన వైద్యం అందడం లేదని అధికారులు పేర్కొన్నారు. అర్హత లేకుండా ఎవరైనా గ్రామాల్లో క్లీనిక్‌లు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# భర్తను హతమార్చిన భార్య

**ప్రజానావ, రెబ్బెన :** భర్తను భార్య హతమార్చిన సంఘటన గురువారం రెబ్బెన మండలం తక్కలపల్లి గ్రామంలో జరిగింది. రెబ్బెన ఎస్సై చంద్రశేఖర్ వివరాల ప్రకారం.. తక్కలపల్లి గ్రామంలో నివాసముంటున్న పుప్పాల అమృత విలాస్ దంపతులకు ఇద్దరు కూతుళ్లు, కొడుకు ఉన్నాడు. కొడుకు పుప్పాల సతీష్ (30), రజితను వివాహం చేసుకొని తల్లి ఇంటి పక్క రూములో నివాసం ఉంటున్నాడు. వ్యవసాయ కూలీ పనులు చేసుకునే పుప్పాల సతీష్ ప్రతినిత్యం మద్యం తాగి ఇంటికి వచ్చేవాడు. ఈ క్రమంలో సతీష్ రజితకు మధ్య తరచుగా గొడవలు జరుగుతూ ఉండేవి. రజిత తిడుతూ అందరిని పురుగుల మందు పెట్టి చంపుతానని అంటూ ఉన్నప్పటికీ కుటుంబ సభ్యులు భార్యా భర్తల గొడవ కావడంతో సర్దుకొని పోయేవాళ్లు. గురువారం రోజున సతీష్ మద్యం సేవించి అమ్మమ్మ వాళ్ల ఇంటికి వెళ్లి పడుకున్నాడు. రజిత అక్కడికి వెళ్లి గుర్తు తెలియని పురుగుల మందు గ్లాసులో పోసి తాగిపిస్తుండగా అదే గ్రామానికి చెందిన గాజుల సందీప్ చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా కుటుంబ సభ్యులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. అక్కడ సతీష్ మంచంపై నురగలు కక్కుతూ కనిపించగా జరిగిన విషయం ఆరా తీస్తుండగానే సతీష్ మృతి చెందాడు. సతీష్ తల్లి అమృత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# కూకట్‌పల్లిలో అగ్నిప్రమాదం

## టిఫిన్ సెంటర్‌లో మంటలు

**ప్రజానావ, హైదరాబాద్ :** హైదరాబాద్ కూకట్‌పల్లి హౌసింగ్‌బోర్డ్ కాలనీలోభారీ అగ్నిప్రమాదం జరిగింది. గురువారం తెల్లవారుజామున కేపీహెచ్‌బీలోని అర్జున్ థియేటర్ సమీపంలో ఉన్న కంచుకోట టిఫిన్ సెంటర్‌లో ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. దీంతో హోటల్‌లో ఉన్న ఫర్నీచర్ మొత్తం అగ్నికి ఆహుతైంది. హోటల్ వెలుపల ఆపి ఉంచిన రెండు మోటారు సైకిళ్లు కూడా దగ్ధమైంది. భారీగా అగ్నికీలలు ఎగసిపడటంతో ఆ ప్రాంతంలో దట్టంగా పొగలు కమ్ముకున్నాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. రెండు ఫైర్ ఇంజిన్లతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అయితే అప్పటికే హోటల్ మెంత్తం దగ్ధమైపోయింది. మంటలు అంటుకోవడానికి గల కారణాలు ఇంకా తెలియారాలేదు. అయితే షార్ట్ స్కర్యూట్ వల్లే ప్రమాదం జరిగి ఉండొచ్చని అధికారులు అంటున్నారు. కాగా, తెల్లవారుజామున ప్రమాదం చోటుచేసుకోవడంతో ఎవరికీ ఎలాంటి హాని జరుగలేదు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం

## నలుగురు యాదాద్రి వాసులు దుర్మరణం

**ప్రజానావ, హైదరాబాద్:** మహారాష్ట్రలోని ఔరంగాబాద్ వద్ద గురువారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. యాత్రికులతో వెళ్తున్న తుఫాన్ వాహనం.. అదుపుతప్పి ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే నలుగురు ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. మరో 10 మంది తీవ్రంగా గాయపడడంతో, వారిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. బాధితులంతా యాదాద్రి భువనగిరి జిల్లాలోని కొండగడప గ్రామానికి చెందిన వారు. షిరిడి దైవ దర్శనానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు. ఇక నలుగురు మృతులు ఒకే కుటుంబానికి చెందిన వారని పోలీసుల విచారణలో తేలింది. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఖమ్మం ఘటన తరహాలో మరో పత్తి గోదాం దగ్ధం

## భూపాలపల్లి జిల్లా జిన్నింగ్ మిల్లులో అగ్నిప్రమాదం

## సుమారు కోటి రూపాయల పత్తి దగ్ధమైనట్లు వెల్లడి

**ప్రజానావ, జయశంకర్ భూపాలపల్లి:** ఖమ్మం జిల్లాలోని పత్తి బస్తాలు అగ్నికి ఆహుతి అయిన ఘటన మరవక ముందే.. ఆ మరునాడే జయశంకర్ భూపాలపల్లిలో మరో అగ్ని ప్రమాద ఘటన చోటు చేసుకుంది. కాటారం మండల కేంద్రంలోని మీనాక్షి జన్నింగ్ మిల్లులో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. దీంతో భారీగా మంటలు ఎగసిపడ్డాయి. స్థానికులు వెంటనే స్పందించి.. పోలీసులతోపాటు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో వారు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. సందర్భంగా మంటలు ఆర్పేందుకు వారు రంగంలోకి దిగారు. భారీ అగ్ని ప్రమాదం కారణంగా జన్నింగ్ మిల్ పరిసర ప్రాంతం దట్టమైన పొగలు కమ్ముకొన్నాయి. ఈ అగ్ని ప్రమాదంలో... వెయ్యి క్వింటాళ్ల పత్తి దగ్ధమైనట్లు తెలుస్తోంది. కోటి రూపాయిల పత్తి దగ్ధమైందని కంపెనీ యాజమాన్యం వెల్లడించింది. మరోవైపు ఈ అగ్ని ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదవశాత్తు పత్తికి మంటలు అంటుకున్నాయని స్థానికులు చెబుతున్నారు. అయితే ప్రమాదానికి గల కారణాలపై పోలీసు ఆరా తీస్తున్నారు. ఖమ్మం పత్తి మార్కెట్‌లో బుధవారం రాత్రి అగ్ని ప్రమాదం సంభవించింది. మంటలకు దాదాపు మూడు వందల పత్తి బస్తాలు దగ్ధమయ్యాయి. ఈ ఘటనపై సమాచారం అందుకొన్న సిబ్బంది వెంటనే ఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. అయితే ప్రమాదానికి గల కారణాలు సైతం తెలియ రాలేదు. సంక్రాంతి పండగ కావడంతో.. పత్తి మార్కెట్‌కు జనవరి 16వ తేదీ వరకు సెలవులు ఉన్నాయి. అయితే పండగ తర్వాత పత్తిని విక్రయిద్దామని పలువురు రైతులు.. తమ పత్తి పంటను ఈ మార్కెట్‌లో ఉంచినట్లు తెలుస్తోంది. ఆయా రైతుల పత్తి బస్తాలే అగ్నికి ఆహుతి అయ్యాయని సమాచారం. అగ్ని ప్రమాదం ఎలా సంభవించిందనే దానిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ అగ్ని ప్రమాదం సంభవించి.. కొన్ని గంటలకే.. జయశంకర్ భూపాలపల్లిలోని కాటారం మండల కేంద్రంలో అగ్ని ప్రమాదం సంభవించడం పట్ల పలు సందేహాలు సైతం వ్యక్తమవుతోన్నాయి. ఇదే మీ వేసవి కాలం కాదని పత్తి రైతులు పేర్కొంటున్నారు. చలి కాలంలో.. అదీ కూడా విపరీతమైన చలి కొనసాగుతోన్న వేళ.. ఈ తరహా ఘటనలు ఎందుకు చోటు చేసుకొంటున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
శుక్రవారం
17 జనవరి 2025


# తక్షణమే తప్పుకోవడానికి సిద్ధంగా ఉన్నా



## బోర్డుకు తెలియజేసిన రోహిత్ శర్మ

**ముంబై:** టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తన భవితవ్యంపై భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ)కి స్పష్టత ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇటీవల పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న రోహిత్ శర్మ.. కెప్టెన్‌గానూ విఫలమవుతున్నాడు. టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం రోహిత్.. అటు బ్యాటర్‌గా.. ఇటు కెప్టెన్‌గానూ తడబడుతున్నాడు. శ్రీలంక గడ్డపై వన్డే సిరీస్‌ను కోల్పోవడంతో పాటు సొంతగడ్డపై ఎన్నడూ లేని విధంగా టెస్ట్ సిరీస్‌లో క్లీన్ స్వీప్ అవ్వడం.. ఆసీస్ గడ్డపై బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 1-3తో చేజార్చుకోవడంతో రోహిత్ శర్మపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. చివరి 8 టెస్ట్‌ల్లో టీమిండి యాకు కావాల్సిన మూడు విజయాలను రోహిత్ అందించలేక పోయాడు. దాంతో భారత్ డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్ దక్కించుకో లేకపోయింది. పేలవ బ్యాటింగ్‌తో ఆసీస్‌తో చివరి టెస్ట్‌కు రోహిత్ శర్మనే స్వయంగా తప్పుకున్నాడు. తుది జట్టు నుంచి తప్పుకున్న టీమిండియా కెప్టెన్‌గానూ రోహిత్ శర్మ గుర్తింపు పొందాడు. పేలవ బ్యాటింగ్, చెత్త కెప్టెన్సీ నేపథ్యంలో రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించాలని అభిమానులు, క్రికెట్ విశ్లేషకు లు సూచిస్తున్నారు. జట్టు నుంచి తప్పుకొని కుర్రాళ్లకు అవకా శాలు ఇవ్వాలని కోరుతున్నారు. ఆస్ట్రేలియా పర్యటనలో టీ మిండియా పేలవ ప్రదర్శనపై ఇటీవలే బీసీసీఐ సమీక్ష సమా వేశం నిర్వహించింది. ఈ సమావేశానికి రోహిత్ శర్మతో పాటు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ హాజరయ్యాడు. జట్టు పేలవ ప్రదర్శనతో పాటు సిరీస్ మధ్యలోనే రవిచంద్రన్ అశ్విన్ తప్పుకోవడం వంటి విషయాలపై బీసీసీఐ వివరణ కోరినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఈ సమావేశానికి సంబంధించిన వివరాలు ఇప్పటి వరకు అధికారికంగా బయటకు రాలేదు. కానీ అనేక ఊహాగానాలు తెరపైకి వచ్చాయి. టీమిండియా డ్రెస్సింగ్ రూమ్‌లో కఠిన ఆంక్షలు అమలు చేయాలని గౌతమ్ గంభీర్ బీసీసీఐకి సూచించనట్లు వార్తలు వచ్చాయి. విదేశీ పర్యటనల్లో కుటుంబ సభ్యులను ఎక్కువ రోజులు అనుమతించకూడదని, యో యో టెస్ట్‌ను మళ్లీ నిర్వహించాలని గంభీర్.. బీసీసీఐని కోరినట్లు.. అందుకు బోర్డు అంగీకరించినట్లు కూడా ప్రచారం జరుగుతోంది. మరోవైపు రోహిత్ శర్మ.. ఫ్యూచర్ కెప్టెన్‌ను సిద్ధం చేసుకోవాలని బీసీసీఐకి సూచించినట్లు సమాచారం. తన వల్లే జట్టుకు సమస్యలు ఏర్పడితే.. తక్షణమే తప్పుకోవడానికి సిద్ధంగా ఉన్నానని కూడా రోహిత్ బోర్డుకు తెలియజేసినట్లు ప్రచారం జరుగుతోంది.అలా కాకుండా మరో కెప్టెన్‌ను సిద్ధం చేసే వరకు కూడా జట్టులో కొనసాగేందుకు తనకు ఎలాంటి అభ్యంతరం లేదని రోహిత్ వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 అనంతరం సీనియర్ ఆటగాళ్ల భవితవ్యంపై క్లారిటీ రానుంది. ఈ టోర్నీ మెరుగ్గా రాణిస్తే సీనియర్ ఆటగాళ్లు జట్టులో కొనసాగుతారు. అలా కాకుండా పేలవ ప్రదర్శన కనబరిస్తే మాత్రం బీసీసీఐ కఠిన నిర్ణయాలు తీసుకునే ఛాన్స్ ఉంది.


## టీమిండియా బ్యాటింగ్ కోచ్‌గా

# సితాన్షు కోటక్!?

### టీమిండియా వరుస వైఫల్యాలపై బీసీసీఐ మార్పులు?



**ముంబై:** టీమిండియా బ్యాటింగ్ కోచ్‌గా దేశవాళీ దిగ్గజం, భారత్-ఏ హెడ్ కోచ్ సితాన్షు కోటక్‌ను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. టీమిండియా వరుస పరాజయాల నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) బ్యాటింగ్ కోచ్‌ను నియమించాలనే నిర్ణయానికి వచ్చినట్లు ఓ జాతీయ ఛానెల్ పేర్కొంది. బ్యాటింగ్‌కు స్పెషలిస్ట్ కోచ్‌ను నియమిస్తేనే టీమిండియా వరుస వైఫల్యాలకు బ్రేక్ పడుతుందనే ఆలోచనలో బోర్డు ఉన్నట్లు సమాచారం. దేశవాళీ క్రికెట్ దిగ్గజమైన సితాన్షు కోటక్ పేరును ఖరారు చేసినట్లు టైమ్స్ ఆఫ్ ఇండియాపేర్కొంది. సితాన్షు కోటక్ గతంలో టీమిండియాకు తాత్కలిక హెడ్ కోచ్‌గా వ్యవహరించారు. జస్‌ప్రీత్ బుమ్రా సారథ్యంలోని భారత జట్టు టీ20 సిరీస్ కోసం ఐర్లాండ్ పర్యటనకు వెళ్లగా.. ఆ సమయంలో సితాన్షు కోటక్ తాత్కలిక హెడ్ కోచ్‌గా పనిచేశారు. గతేడాది నవంబర్‌లో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లిన భారత్-ఏ జట్టుకు హెడ్ కోచ్‌గా పనిచేశారు. 1992-93 వరకు సౌరాష్ట్ర తరఫున దేశవాళీ క్రికెట్ ఆడిన 53 ఏళ్ల సితాన్షు.. 130 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో 8061 పరుగులు చేశాడు. ఇందులో 15 శతకాలు, 55 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అతని బ్యాటింగ్ యావరేజ్ 41.76 ఉండటం విశేషం. సౌరాష్ట్ర జట్టుకు సారథిగా వ్యవహరించిన సితాన్షు కోటక్.. రిటైర్మెంట్ అనంతరం కోచ్‌గా తన రెండో ఇన్నింగ్స్ ను ప్రారంభించాడు. సౌరాష్ట్ర హెడ్ కోచ్‌గా పనిచేసిన అతను అనంతరం బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీ(ఎన్‌సీఏ)లో బ్యాటింగ్ కోచ్‌గా చేరాడు. గత నాలుగేళు ్లగా ఇండియా-ఏ హెడ్ కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు. బంగ్లాదేశ్, సౌతాఫ్రికా, ఆస్ట్రేలియా పర్యటనల్లో భారత్-ఏ జట్టును పర్యవేక్షించాడు. ఐపీఎల్ 2017లో గుజరాత్ లయన్స్ జట్టుకు అసిస్టెంట్ కోచ్‌గానూ సేవలందించాడు. 'ఇండియా బ్యాటింగ్ కోచ్ పదవి కోసం సితాన్షు కోటక్ పేరును పరిశీలించాం. ఫిబ్రవరి జరిగే ఛాంపియన్స్ ట్రోఫీతోనే అతను బ్యాటింగ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ఈ విషయమై బీసీసీఐ త్వరలోనే అధికారిక ప్రకటన చేయనుంది. గత రెండు సిరీస్‌ల్లో టీమిండియా బ్యాటర్లు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. సీనియర్లు కూడా బ్యాటింగ్‌లో తడబడుతున్నారు. బ్యాటింగ్ పాయింట్ ఆఫ్ వ్యూలో టీమిండియా సపోర్ట్ స్టాఫ్‌ను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది.'అని ఓ అధికారి పేర్కొన్నాడు. ప్రస్తుతం టీమిండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ వ్యవహరిస్తుండగా.. బౌలింగ్ కోచ్‌గా మోర్నీ మోర్కెల్ పనిచేస్తున్నాడు. ఫీల్డింగ్ కోచ్ టీ దిలీప్, అసిస్టెంట్ కోచ్‌లుగా అభిషేక్ నాయర్, ర్యాన్ టెన్ దస్కాటేలు ఉన్నారు. అభిషేక్ నాయర్ రోల్ బ్యాటర్లకు అండగా ఉండటమేనని, గంభీర్ స్పెషలిస్ట్ బ్యాటింగ్ కోచ్‌ను తీసుకోలేదు. దాంతో విక్రమ్ సింగ్ రాథోడ్ అనంతరం టీమిండియాకు స్పెషలిస్ట్ బ్యాటింగ్ కోచ్ లేకుండా పోయాడు.



## టెస్టు జట్టుకు కెప్టెన్‌గా పంత్‌ను

# నియమించే అవకాశం

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్‌లో కెప్టెన్సీ అంశం గత కొద్ది రోజులుగా వార్తల్లో నిలుస్తోంది. రోహిత్ శర్మ తర్వాత టెస్టు జట్టుకు కెప్టెన్‌గా ఎవరు వ్యవహరిస్తారనే దానిపై చర్చ సాగుతోంది. చాలా మంది నిపుణులు ఈ బాధ్యత కోసం స్టార్ వికెట్ కీపర్-బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ పేరును కూడా సూచిస్తున్నారు. ఇది జరుగుతుందా లేదా అనేది రాబోయే నెలల్లో మాత్రమే తెలుస్తుంది. కానీ, అంతకుముందే పంత్ ఇప్పటికే జట్టు కమాండ్‌ను పొందాడు. ఇది టీమ్ ఇండియా కాదు. ఢిల్లీ క్రికెట్ జట్టు కమాండ్. అవును, స్టార్ వికెట్ కీపర్ రంజీ ట్రోఫీ తదుపరి మ్యాచ్‌కి ఢిల్లీ క్రికెట్ జట్టు కెప్టెన్సీని పొందాడు. ఈ మ్యాచ్‌కు ఢిల్లీ జట్టును జనవరి 17 శుక్రవారం ప్రకటించనున్నారు. రంజీ ట్రోఫీ గ్రూప్ దశ జనవరి 23 నుంచి ప్రారంభమవుతుంది. ఇందులో టీమ్ ఇండియాలోని కొంతమంది ఆటగాళ్లు కూడా ఆడబోతున్నారు. ఢిల్లీ వైపు నుంచి పంత్ ఇప్పటికే తన లభ్యత గురించి అసోసియేషన్ అధ్యక్షుడికి తెలియజేశాడు. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పుడు జట్టుకు సారథి కూడా చేస్తాడనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఢిల్లీ తన తదుపరి మ్యాచ్‌ని సౌరాష్ట్రతో ఆడాల్సి ఉంది. టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం, జనవరి 17, శుక్రవారం, ఢిల్లీ, డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ సెలక్షన్ కమిటీ ఈ మ్యాచ్ కోసం జట్టును ప్రకటిస్తుంది. నివేదికలో, ఢిల్లీ, డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ అధికారిని ఉటంకిస్తూ, ఈ సమావేశంలోనే పంత్ పేరు ఆమోదించబడుతుందని చెబుతున్నారు. ఈ సమయంలో, 38 మంది ఆటగాళ్లతో కూడిన జట్టులో ఈ మ్యాచ్ కోసం జట్టును ఎంపిక చేస్తారు. ప్రస్తుతం ఈ జట్టును తదుపరి మ్యాచ్‌కు మాత్రమే ఎంపిక చేస్తున్నారు. ఆ తర్వాత కూడా ఢిల్లీ గ్రూప్ దశలో చివరి మ్యాచ్ ఆడాల్సి ఉంది. కానీ, అందులో పంత్ ఆడే అవకాశం లేదు. విరాట్ కోహ్లీ విషయానికి వస్తే, ఇప్పటి వరకు స్టార్ బ్యాట్స్‌మెన్ నుంచి డీడీసీఏ ఎలాంటి అప్‌డేట్‌ను అందుకోలేదు. పంత్ అందుబాటులోకి వచ్చినప్పటి నుంచి కోహ్లీ ఈ మ్యాచ్‌కు అందుబాటులోకి వస్తాడా లేదా అన్నది అందరి దృష్టి కోహ్లీపైనే ఉంది. అలాగే, ఇటీవల రోహిత్ శర్మ ముంబై రంజీ జట్టుతో ప్రాక్టీస్ చేశాడు. అతను కూడా తదుపరి మ్యాచ్‌లో పాల్గొనవచ్చని సూచించాడు. ఆస్ట్రేలియా పర్యటనలో జట్టులో భాగమైన కోహ్లీలాగే యశస్వి జైస్వాల్ (ముంబై), శుభ్‌మన్ గిల్ (పంజాబ్) తమ తమ జట్లతో ఆడేందుకు అంగీకరించారు.



# ఫిట్‌నెస్ లెవెల్స్ చెక్ చేసేందుకు యోయో టెస్ట్

### మళ్లీ అమల్లోకి తేనున్న బీసీసీఐ

**ముంబై:** తమ సభ్యుల్లోని ఫిట్‌నెస్ లెవెల్స్ తెలుసుకునేందుకు టీమ్‌ఇండియా ఒకప్పుడు యో యో టెస్టును నిర్వహించేది. స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన సమయంలో ఈ టెస్ట్‌ను వారు క్రమం తప్పకుండా పాటించేవారు. అయితే, అది చాలా కఠినంగా ఉందని, దాని కారణంగా ప్లేయర్లు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారనే వ్యాఖ్యలు రావడం వల్ల బీసీసీఐ దాన్ని కొంతకాలంగా పక్కన పెట్టేసింది. అయితే త్వరలోనే మళ్లీ ఈ రూల్ అమల్లోకి వచ్చేలా బీసీసీఐ సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. క్రికెటర్ల ఫిట్‌నెస్ ఇప్పుడు అత్యంత కీలకంగా అవ్వడం వల్లనే బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకోనుందట. ఆస్ట్రేలియా టూర్‌లో ఘోర పరాభవాన్ని మూటగట్టుకున్న టీమ్‌ఇండియాను మళ్లీ ఫామ్‌లోకి తెచ్చేం దుకు బీసీసీఐ పలు మార్పులను చేసేందుకు ప్రారంభించింది. ఈ క్రమంలో ప్లేయర్ల ఫిట్‌నెస్ విషయంలోనూ కఠినంగానే వ్యవహరించనుంది. అయితే 'యోయో' టెస్టు నిర్వహించాలని వైద్యబృందం నుంచి సూచనలు వచ్చాయని వార్తలూ జోరు గానే వినిపిస్తున్నాయి. "ఇప్పటి వరకు క్రికెటర్లు ఎక్కువ మ్యాచ్‌లు ఆడుతుండటం వల్ల బోర్డు ఉదాసీనంగా వ్యవహరిం చింది. కానీ ఇప్పుడు గాయాలు కూడా ఇబ్బందికి గురి చేసే అంశంగా మారింది. ఫిట్‌నెస్ విషయాన్ని కొందరు చాలా తేలిగ్గా తీసుకుంటున్నారు. అందుకే, ఫిట్‌నెస్ లెవెల్స్‌ను తెలు సుకునేందుకు అవసరమైన టెస్టును మళ్లీ తీసుకురావాలని భావిస్తోంది" అని బీసీసీఐ క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. మరోవైపు ఆస్ట్రేలియాతో జరిగిన సిరీస్‌లో సీనియర్ ప్లేయర్లైన రోహిత్, విరాట్ కోహ్లీ పేలవ ఫామ్‌ను కనబరిచారు. జట్టును కాపాడటంలో దారుణంగా విఫలమయ్యారు. ఈ క్రమంలో హెడ్ కోచ్ గంభీర్ తమ టీమ్‌లోకి ఓ ఎక్స్‌ట్రా బ్యాటింగ్ కోచ్‌ను తీసుకోవాలని భావిస్తోన్నట్లు సమాచారం. అయితే, ఈ ఇది ఓ ప్రపోజల్ స్థాయిలోనే ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని సమాచారం. ఇదిలా ఉండగా, గంభీర్ బాధ్యతలు చేపట్టిన తర్వాత శ్రీలంకతో వన్డే సిరీస్, కివీస్, ఆసీస్ జట్లతో టెస్టు సిరీస్‌ల్లో భారత్ ఓటమిని చవి చూసింది. బౌలింగ్‌లో జస్‌ప్రీత్ బుమ్రా రాణించినప్పటికీ, మిగతా బౌలర్ల పెర్ఫామెన్స్ అంతంతమాత్రంగానే ఉంది. ఇటు బ్యాటింగ్ విభాగం కూడా తీవ్ర నిరాశ పరుస్తోంది. దీంతో పలు మార్పులు చేయాలని బోర్డు భావిస్తున్నట్లు క్రికెట్ వర్గాల మాట.

# నిలకడగా రాణిస్తున్న పడిక్కల్

### ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో స్థానానికి ఎదురుచూపు



**వడోదర:** ఛాంపియన్స్ ట్రోఫీ వన్డే టోర్నీ ప్రారంభానికి కేవలం నెల రోజుల సమయం మాత్రమే ఉంది. దేశవాళీ వేదికగా జరిగిన విజయ్ హజారే టోర్నీలో అద్భుత ప్రదర్శన కనబర్చిన కొందరు ఆటగాళ్లు ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో స్థానం కోసం కన్నేశారు. వారిలో కర్ణాటకకు చెందిన యువ ప్లేయర్ దేవదత్ పడిక్కల్ ఒకడిగా నిలిచాడు. ఈ విజయ్ హజారే టోర్నీలో దేవదత్ పడి క్కల్ అద్భుత ప్రదర్శనను కొనసాగించాడు. ఆస్ట్రేలియాతో టెస్ట్ సిరీస్ తర్వాత, పడిక్కల్ కర్ణాటక జట్టులో చేరి క్వార్టర్ ఫైనల్, సెమీ-ఫైనల్స్ ఆడాడు. ఈ మ్యాచ్‌ల్లో అద్భుత బ్యాటింగ్‌ను కనబరుస్తూ కర్ణాటక జట్టు ఫైనల్స్‌లోకి ప్రవేశించడంలో కీలక పాత్ర పోషించాడు. క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా దేవదత్ పడిక్కల్ కర్ణాటక జట్టులో చేరాడు. ఈ క్రమంలో వడోదరతో జరిగిన కీలక మ్యాచ్‌లో రంగంలోకి దిగిన పడిక్కల్ 102 పరు గులతో మెరిశాడు. సెమీఫైనల్ మ్యాచ్ లోనూ బ్యాటింగ్ ప్రారం భించిన పడిక్కల్ 86 పరుగులు చేశాడు. ఈ అద్భుత బ్యాటిం గ్‌తో కర్ణాటక జట్టును ఫైనల్‌కు చేర్చడంలో యువ బ్యాట్స్‌మెన్ సక్సెస్ అయ్యాడు. దేవదత్ పడిక్కల్ వన్డే ఫార్మాట్‌లో అదరగొట్టే బ్యాట్స్‌మెన్ అని చెబుతుంటారు. లిస్ట్-ఎ క్రికెట్‌లో ఈ యువ బ్యాటర్ సాధించిన పరుగులే ఇందుకు నిదర్శనం. 2019లో లిస్ట్-ఎ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన దేవదత్ పడిక్కల్ ఇప్పటి వరకు 31 ఇన్నింగ్స్‌లు ఆడాడు. ఈ క్రమంలో అతను 9 సెంచ రీలు, 12 అర్ధ సెంచరీలు చేశాడు. అంటే పడిక్కల్ 31 ఇన్నిం గ్స్‌ల్లో 21 సార్లు 50 స్కోర్లు నమోదు చేశాడు. అలాగే, 82.52 సగటుతో పరుగులు చేసిన దేవదత్ పడిక్కల్ ఇప్పటివరకు 2063 పరుగులు సాధించాడు. దేవదత్ పడిక్కల్ గత కొన్నే ళ్లుగా ఇలాంటి అద్భుతమైన ప్రదర్శనలతో టీమిండియా తలుపులు తడుతున్నాడు. అయితే, గత 5 ఏళ్లుగా పడిక్కల్‌కు వన్డే జట్టులో చోటు దక్కకపోవడం ఆశ్చర్యకరం. దేవదత్ పడిక్కల్ 2018లో ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో తొలిసారి బ్యాటింగ్ చేశాడు. అప్పటి నుంచి అతను 41 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడి మొత్తం 4664 పరుగులు చేశాడు. ఈ కాలంలో అతను 6 సెంచరీలు, 17 అర్ధసెంచరీలు చేశాడు. 2019లో లిస్ట్-ఎ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన పడిక్కల్ 32 మ్యాచ్‌ల్లో 31 ఇన్నింగ్స్‌లు ఆడి 91.20 స్ట్రైక్ రేట్‌తో మొత్తం 2063 పరుగులు చేశాడు. అలాగే, అతను 2021 విజయ్ హజారే టోర్నమెంట్‌లో వరుసగా 4 సెంచరీలు సాధించాడు. ప్రస్తుతం, అద్భుతమైన ఫామ్‌లో ఉన్న దేవదత్ పడిక్కల్ భారత్ వన్డే జట్టులో అవకాశం కోసం చూస్తున్నాడు.



# టీమిండియా బ్యాటింగ్ కోచ్‌గా సిద్ధం

### ఇంగ్లాండ్ దిగ్గజ బ్యాట్స్‌మెన్ కెవిన్ పీటర్సన్

**లండన్:** ఆస్ట్రేలియా టూర్‌లో ఘోర పరాజయం తర్వాత టీమిండియాలో అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ప్రస్తుత కోచింగ్ సెటప్‌పై బీసీసీఐ సంతోషంగా లేదనే వార్తలు కూడా ఉన్నాయి. ప్రస్తుతం, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌తో పాటు, టీమ్ ఇండియాకు ఇద్దరు అసిస్టెంట్ కోచ్‌లు కూడా ఉన్నారు. వీరి పనితో బీసీసీఐ సంతృప్తి చెందలేదు. అందుకే ఇప్పుడు బ్యాటింగ్ కోచ్ కోసం వెతుకుతున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. బ్యాటింగ్ కోచ్ బాధ్యత ఎవరు తీసుకుంటారనేది ప్రశ్నగా మారింది. అయితే, ఈ పాత్రను పోషించేందుకు ఇంగ్లండ్ మాజీ బ్యాట్స్‌మెన్ కెవిన్ పీటర్సన్ సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించాడు. టీమిండియా బ్యాటింగ్ కోచ్‌గా తాను అందుబాటులో ఉన్నానని ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ తెలిపాడు. కెవిన్ పీటర్సన్ తన సంచలన ప్రకటనలకు ప్రసిద్ధి చెందాడు. %శ% లో చాలా చురుకుగా ఉంటాడు. టీమిండియా బ్యాటింగ్ కోచ్‌ని నియమించుకోబోతోందని సోషల్ మీడియాలో వార్తలు వ్యాపించాయి. ఈ మాజీ బ్యాట్స్‌మెన్ తాను అందుబాటులో ఉన్నానంటూ రాసుకొచ్చాడు. పీటర్సన్ చేసిన ఈ ప్రకటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కెవిన్ పీటర్సన్ దక్షిణాఫ్రికాలో జన్మించాడు. అయితే, అతను ఇంగ్లాండ్ తరఫున 104 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. అందులో అతను 47 కంటే ఎక్కువ సగటుతో 8181 పరుగులు చేశాడు. అతని బ్యాట్ నుంచి 23 సెంచరీలు, 55 హాఫ్ సెంచరీలు వచ్చాయి. ఇది కాకుండా, పీటర్సన్ ఇంగ్లాండ్ తరఫున 136 %వాణ×% మ్యాచ్‌లు ఆడాడు. అందులో అతను 40 కంటే ఎక్కువ సగటుతో 4440 పరుగులు చేశాడు. పీటర్సన్ అంతర్జాతీయ వన్డేల్లో 9 సెంచరీలు సాధించాడు. పీటర్సన్ 37.93 సగటుతో 1176 పరుగులు చేశాడు. అతని స్ట్రైక్ రేట్ 141 కంటే ఎక్కువ. పీటర్సన్ మూడు ఫార్మాట్లలో అద్భుతమైన బ్యాట్స్‌మెన్ అని స్పష్టంగా చెప్పవచ్చు. ఇది కాకుండా, పీటర్సన్ ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 49.76 సగటుతో 16522 పరుగులు చేశాడు. ఇందులో 50 సెంచరీలు ఉన్నాయి. లిస్ట్ ఏలో అతని పేరు మీద 15 సెంచరీలు ఉన్నాయి. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో పీటర్సన్ అత్యుత్తమ స్కోరు 355 పరుగులు. కెవిన్ పీటర్సన్ గొప్పదనం ఏమిటంటే, అతను పేస్, స్పిన్ బౌలర్లకు వ్యతిరేకంగా చాలా విజయవంతమయ్యాడు. స్పిన్నర్లను ఆడే టెక్నిక్ రాహుల్ ద్రవిడ్ స్వయంగా నేర్పించాడు. ఈ ఏడాది ఐపీఎల్ తర్వాత, ఇంగ్లండ్ టూర్‌లో టీమిండియా ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను ఆడాల్సి ఉంది. ఇందులో పీటర్సన్ కీలక పాత్ర పోషించగలడు. ఇంగ్లండ్‌లో చాలా కాలం గడిపిన అతను అక్కడి వాతావరణం, పిచ్ స్వభావం, బౌలర్ల మైండ్‌సెట్‌ని అర్థం చేసుకున్నాడు. సహజంగానే, విరాట్ కోహ్లీ వంటి బ్యాట్స్‌మెన్‌లకు పీటర్సన్ సహాయం చేయగలడు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..



# సినిమా CINEMA



## అజిత్ 'పట్టుదల' ఫస్ట్‌లుక్ విడుదల

తమిళ అగ్ర నటుడు అజిత్ ప్రస్తుతం కార్ రేసింగ్ పోటీల్లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. రీసెంట్‌గా దుబాయ్‌లో జరిగిన కార్ రేసింగ్ పోటీల్లో మూడో స్థానంలో నిలిచి సత్తాచాటింది అజిత్ రేసింగ్ జట్టు. దీంతో నటుడిగానే కాకుండా రేసర్‌గా రాణించిన అజిత్‌పై ప్రశంసలు కురిపించారు ప్రముఖులు. ఇదిలావుంటే ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'విడాముయర్చి' . ఏకే 62గా వస్తున్న ఈ సినిమాకు మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తుండగా.. త్రిష కథానాయికగా నటిస్తుంది. అయితే ఈ సినిమాను తెలుగులో పట్టుదల పేరుతో విడుదల చేస్తున్నారు మేకర్స్. ఈ సందర్భంగా ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు. మరోవైపు ఈ సినిమా ట్రైలర్‌ని నేడు 6.40 నిమిషాలకు జెమిని టీవీ వేదికగా లాంఛ్ చేయబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఎంత వాడు గాని తర్వాత అజిత్– త్రిష కాంబి నేషన్‌లో ఈ సినిమా రానుండటంతో మూవీ భారీ అంచనాలు ఉన్నాయి.



## సైఫ్ అలీఖాన్ దాడిలో కీలక విషయాలు

### దాడి వెనుక ఇంట్లోవారి హస్తం..?



బాలీవుడ్ స్టార్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. దాడి జరిగిన బాంద్రా నివాసానికి చేరుకొని కీలక సమాచారాన్ని సేకరిస్తున్నారు. నిందితుడి కోసం సీసీటీవీ ఫుటేజ్‌ను కూడా పరిశీలించారు. ఈ క్రమంలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. దాడి ఘటన జరగడానికి రెండు గంటల ముందు వరకూ సైఫ్ నివాసముంటున్న అపార్ట్‌మెంట్‌లోకి ఎవరూ ప్రవేశించలేదని తేలింది. సీసీటీవీ ఫుటేజ్‌లో ఎవరూ అనుమానాస్పదంగా కూడా కన్పించలేదు. దీంతో ఇంట్లో ఉన్న వారే ఈ దాడికి పాల్పడి ఉంటారని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా.. సైఫ్ అలీ ఖాన్ ఇంట్లో ఒక డక్ట్ ఉందని, అది అతని బెడ్ రూమ్‌లో తెరుచుకుంటుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. నిందితుడు అక్కడి నుంచే అతని ఇంట్లోకి ప్రవేశించి ఉండొచ్చన్న అనుమానాలూ వ్యక్తమవుతున్నాయి. ఇక ఈ దాడిలో సైఫ్ అలీఖాన్‌తోపాటు అతని నివాసంలోని మహిళా సిబ్బంది కూడా కత్తిపోట్లకు గురైనట్లు పోలీసులు తెలిపారు. ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేర్చినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం సదరు మహిళ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వెల్లడించారు. మరోవైపు సైఫ్ అలీఖాన్ సిబ్బందిలోని ఐదుగురిని పోలీసులు ప్రశ్నిస్తున్నారు. నిందితుడిని పట్టుకునేందుకు అన్ని కోణాల్లోనూ దర్యాప్తు చేస్తున్నట్లు ముంబై పోలీసులు తెలిపారు. బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ మీద దాడి జరిగిన విషయం తెలిసిందే. అతడిపై గుర్తుతెలియని వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. గురువారం తెల్లవారుజామున ముంబైలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్‌పై దాడి చేశాడు. దీంతో ఆయన ఒంటిపై ఆరుచోట్ల గాయాలయ్యాయి. దీంతో కుటుంబ సభ్యులు ఆయనను హుటాహుటిన లీలావతి దవాఖానకు తరలించారు. సైఫ్ అలీఖాన్‌కు రెండు చోట్ల లోతుగా గాయలయ్యాయి. వెన్నెముక పక్కన కూడా కత్తి పోట్లు ఉన్నాయని పోలీసులు తెలిపారు. తెల్లవారుజామున 2 గంటల సమయంలో దుండగుడు దొంగతనానికి యత్నించాడని, ఈ క్రమంలోనే సైఫ్‌పై దాడి జరిగినట్లు వెల్లడించారు. 3.30 గంటలకు ఆయనను దవాఖానకు తరలించారని చెప్పారు. ప్రస్తుతం వైద్యులు ఆయనకు సర్జరీ చేస్తున్నారు. శస్త్ర చికిత్స తర్వాతే సైఫ్ ఆరోగ్య పరిస్థితిపై స్పష్టత రానుంది.

## చంద్రగిరి పోలీస్‌స్టేషన్‌కు మంచు మనోజ్

నటుడు మంచు మనోజ్ చంద్రగిరి పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. నిన్న జరిగిన పరిణామాల నేపథ్యంలో డీఎస్పీని కలిశారు. తిరుపతిలోని మోహన్‌బాబు యూనివర్సిటీకి తాను వెళ్లినప్పుడు చోటుచేసుకున్న పరిణామాలపై రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. తనతో పాటు తన భార్య మౌనికపైనా గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేశారని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. తన ఇంటిలోకి తనను ఎందుకు అనుమతించడం లేదని పోలీసు అధికారులను ప్రశ్నించారు. శాంతిభద్రతల దృష్ట్యా తిరుపతి వదిలి వెళ్లాలని పోలీసులు ఆయనకు సూచించారు. అంతర్గత కలహాలతో మోహన్‌బాబు కుటుంబం గత కొన్ని రోజులుగా వార్తల్లో నిలుస్తోన్న విషయం తెలిసిందే.



## దాడి జరగక ముందు కరీనాకపూర్ ఫ్రెండ్స్‌తో పార్టీ

బాలీవుడ్ స్టార్ నటుడు సైఫ్ అలీఖాన్ మీద దాడి జరిగిన విషయం తెలిసిందే. అతడిపై గుర్తు తెలియని వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. గురువారం తెల్లవారుజామున ముంబైలోని ఆయన నివాసంలోకి చొరబడిన దుండగుడు కత్తితో సైఫ్‌పై దాడి చేశాడు. ఈ దాడిలో ఆయన ఒంటిపై ఆరుచోట్ల గాయాలయ్యాయి. ముంబైలోని లీలావతి ఆసుపత్రిలో సైఫ్‌కు వైద్యులు శస్త్రచికిత్స చేశారు. మరోవైపు నిందితుడి కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. కాగా, దాడి ఘటనకు ముందు సైఫ్ అలీఖాన్ భార్య, బాలీవుడ్ స్టార్ నటి కరీనా కపూర్ తన ఫ్రెండ్స్‌తో పార్టీ చేసుకున్నట్లు తెలిసింది. తన సోదరి కరిష్మా కపూర్, స్టార్ నటి సోనమ్ కపూర్, రియా కపూర్‌లతో కలిసి డిన్నర్ డేట్‌ను ఎంజాయ్ చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోను కరీనా కపూర్ తన ఇన్‌స్టా స్టోరీస్‌లో షేర్ చేసింది. ఈ ఫొటోకు 'గర్ల్స్ నైట్' అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ ఫొటో వైరల్‌గా మారింది.

## ఛార్మింగ్ లుక్‌లో ప్రభాస్



అగ్ర హీరో ప్రభాస్ ఈ ఏడాది వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'ది రాజా సాబ్' చిత్రీకరణ తుదిదశకు చేరుకుంది. వేసవిలో ప్రపంచవ్యాప్తంగా విడుదలకానుంది. మారుతి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా మంగళవారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో ప్రభాస్ ఛార్మింగ్ లుక్‌లో కనిపిస్తున్నారు. ప్రభాస్ ఇప్పటివరకు చేయని హారర్ కామెడీ జోనర్ కావడంతో ఈ సినిమాపై అందరిలో ఆసక్తి నెలకొంది. 'ఈ సినిమాలో ప్రభాస్ సరికొత్త రొమాంటిక్ అవతారంలో కనిపిస్తారు. వినోదంతో పాటు కావాల్సినంత యాక్షన్ హంగులుంటాయి. అభిమానులకు ఓ పండగలా దర్శకుడు మారుతి ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నారు' అని చిత్ర బృందం పేర్కొంది. నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: తమన్, ప్రొడక్షన్ డిజైనర్: రాజీవన్, రచన–దర్శకత్వం: మారుతి.



## అలాంటి పాత్ర కావడంతో..

### ఐశ్వర్య రాజేష్ షాకింగ్ కామెంట్స్

వెంకటేష్, అనిల్ రావిపూడి కాంబోలో తెరకెక్కిన లేటెస్ట్ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం'. ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి హీరోయిన్లుగా నటించిన ఈ సినిమాని.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ పై దిల్ రాజు నిర్మించారు. గణేష్, ఉపేంద్ర లిమయే, నరేష్, అవసరాల శ్రీనివాస్‌లు కీలక పాత్రల్లో నటించారు. భీమ్స్ సిసిరోలియో సంగీతాన్ని అందించారు. అయితే సంక్రాంతి కానుకగా నిన్న (జనవరి 14న) థియేటర్లలో ఈ మూవీ రిలీజ్ అయిన సంగతి తెలిసిందే.

ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించి తొలి ఆట నుంచే పాజిటివ్ టాక్‌ను అందుకుంది. అలాగే కలెక్షన్ల విషయంలోనూ మంచి వసూళ్లు సాధిస్తుంది. ఇదిలా ఉంటే.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఐశ్వర్య తన పాత్ర గురించి చెబుతూ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. ఆమె మాట్లాడుతూ.. "నిజానికి ఆ పాత్ర నా దగ్గరికి వచ్చే ముందు ముగ్గురు హీరోయిన్స్ రిజెక్ట్ చేశారు. ఈ విషయాన్ని అనిల్ రావిపూడి ముందే నాతో చెప్పారు. నలుగురి పిల్లల తల్లి పాత్ర కావడంతోనే వాళ్లు రిజెక్ట్ చేసినట్లు చెప్పారు. అది పెద్ద ఇష్యూ అనిపించలేదు. ఎందుకంటే భాగ్యం లాంటి మంచి పాత్ర నాకు దొరకడం నా భాగ్యం. కచ్చితంగా ఈ సినిమా చూస్తే అయ్యో ఇంత మంచి పాత్ర వద్దనుకున్నామే అని వాళ్లు బాధపడతారు" అంటూ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఆమె చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.




## 'బ్రహ్మా ఆనందం' టీజర్ రిలీజ్

టాలీవుడ్ కామెడీ కింగ్ బ్రహ్మానందం, ఆయన తనయుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'బ్రహ్మా ఆనందం'. వెన్నెల కిషోర్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ సినిమా ద్వారా ఆర్‌వీఎస్ నిఖిల్ దర్శకుడిగా పరిచయం అవుతుండగా.. మసూద లాంటి బ్లాక్ బస్టర్ అందుకున్న స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రాహుల్ యాదవ్ నక్కా నిర్మిస్తున్నారు. ఇటీవలే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలోనే మూవీ నుంచి టీజర్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ టీజర్ చూస్తే.. రాజా గౌతమ్, బ్రహ్మానందం తాత మనవడిగా కనిపించబోతున్నట్లు అర్థమవుతుంది. దరిద్రంను పర్స్‌లో పెట్టుకుని బ్రతుకుతున్న రాజా గౌతమ్‌కి అతడి లైఫ్‌లో తాతా వచ్చిన అనంతరం జరిగిన కథేంటి అనేది ఈ సినిమా స్టోరీ అని తెలుస్తుంది. ఫుల్ హిలేరియస్‌గా ఉన్న ఈ టీజర్ ప్రస్తుతం ఆకట్టుకుంటుంది.

Printed, Published and Owned by **Adula Thirupathi,** Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street,Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO : **TELTEL/2023/87657**